
ప్రజాశక్తి

బుధవారం 22 మార్చి 2023 **12** పేజీలు





తిరుపతి చిత్తూరు

పొలిటికల్ 'ఉగాది'

ఎంఎల్‌సి ఎన్నికలతో 'మార్పు'

ఆత్మవిమర్శల్లో ఆయా పార్టీలు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఉగాది అంటేనే తీపి, పులుపు, చేదు, వగర తదితర అన్ని రకాల రుచులను చవి చూస్తాం.. ఈ ఏడాది పొలిటికల్ ఉగాది భలే రంజుగా ఉంది. రాజకీయాలు ఎంఎల్‌సి ఎన్నికలతో ఊహించని రీతిలో తలకిందులయ్యాయి. ఏ పార్టీకి ఆ పార్టీ ఆత్మవిమర్శల్లో పడిపోయి కలిసొచ్చిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించుకుంటున్నాయి. ప్రతిపక్షమైన టిడిపి ఊహించకుండా పట్టభద్రుల్లోకి దూసుకెళితే, అధికార పార్టీ వైసిపి చావు తప్పి కన్ను లొట్టపోయినట్లుగా ఉపాధ్యాయుల్లో అత్తెసరు మెజార్టీతో ఉపాధ్యాయ ఎంఎల్‌సి దక్కించుకుంది. ఇక తాజా సిట్టింగ్‌లను కోల్పోయి పీడిఎఫ్ శ్రేణులు నిరాశతో ఉన్నా, పోరాటాల స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధ్యాయ, 2 లో



కలెక్టరేట్ ఎదుట గ్రామస్తుల 'మెరుపు' నిరసన

తరతరాల రోడ్డు మాకే చెందాలి..!


'ల్యాంకో' దాష్టీకంపై కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'తరతరాల రోడ్డు మాకే చెందాలి' అంటూ చిందేపల్లి గ్రామస్తులు నినాదాలు చేశారు. అడ్డగోలుగా ఆక్రమించుకుని అడ్డుగోడ కట్టిన ల్యాంకో దాష్టీకాన్ని నిరసిస్తూ మంగళవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. వీరి ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామస్తులు 75 ఏళ్లుగా వినియోగిస్తున్న రోడ్డును ఎలక్ట్రో స్టీల్ కంపెనీ (ల్యాంకో) ఆక్రమించడాన్ని నిరసించారు. పరిశ్రమ ఏర్పడి గ్రామస్తులకు అండగా ఉంటుందనుకుంటే వారికి రోడ్డు లేకుండా చేసి వేధించడం దారుణమన్నారు. ఈ ఫ్యాక్టరీకి పొలాలు ఇచ్చి తప్పు చేశామని ప్రజలు వాపోతున్నారన్నారు. కాల్వ పోరంబోకు భూమిలో రోడ్డు ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారులను పక్కదారి పట్టించి అసలైన రోడ్డును దౌర్జన్యంగా మూసివేయడం అప్రజాస్వామికమన్నారు. అడ్డుకున్న గ్రామస్తులపై లాఠీఛార్జి చేసి అరెస్టు చేసి బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి తరలించడం చూస్తుంటే పోలీసు యంత్రాంగం ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఎంతగా లొంగిపోయారో అర్థమవుతుందన్నారు. శ్రీకాళహస్తి ఆర్డీవో దళితులపై జరిగిన దాడికి కేసు నమోదు చేయాలని డిఎస్‌పిని ఆదేశించినా ఇప్పటివరకూ చర్య తీసుకోకపోవడం శోచనీయమన్నారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ స్పందిస్తూ ఆర్ అండ్ బి అధికారులను పరిశీలనకు పంపినట్లు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించకపోతే 23వ తేదీ నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐఎంఎల్ నాయకులు ఆర్.వెంకయ్య మాట్లాడుతూ ఇటువంటి దౌర్జన్యాన్ని తాను ఎపుడూ చూడలేదని, గ్రామస్తులను శత్రువులుగా చూడటం సరైంది కాదన్నారు. రోడ్డును యధాతథంగా రాకపోకలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రంగయ్య, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ, సిపిఎం నాయకులు గంధం మణి, సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, సర్పంచి పాల్గొన్నారు. అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి సంఘీభావం ప్రకటించారు.

రాగి జావతో రక్తహీనతకు చెక్ 6 లో





(తరువాయి భాగం)


పొలిటికల్ 'ఉగాది'

పట్టభద్రుల సమస్యలపై మరింతగా దూసుకెళతామని నేతలు చెబుతూనే ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటున్నారు. ఇక జనసేన 'హీరో'యిజం తప్ప ప్రత్యేక అజెండా లేకుండా కార్యక్రమాల రూపకల్పన ఉందన్న విమర్శలతోనే ముందుకెళుతోంది. బిజెపి అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఎంత పాగా వేయాలని ప్రయత్నిస్తున్నా జనం తిరస్కరిస్తూనే ఉన్నారనడానికి ఎంఎల్‌సి ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోవడమే నిదర్శనం. ఏదిఏమైనా తాజాగా జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలు జనం 'మార్పు'ను కోరుకుంటున్నారనడానికి సంకేతంగా ఉన్నాయన్నది విశ్లేషణ.

అసెంబ్లీ ఎన్నికల నుంచి 'స్థానిక' ఎన్నికల వరకు ఎదురులేకుండా పోయిన వైసిపికి 'చేదు' అనుభవం ఎదురయ్యింది. ఓటమి ఊహించని అధికార పార్టీకి ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో చావుతప్పి కన్ను లొట్టపోయింది. పట్టభద్రుల ఎంఎల్‌సిల్లో అయితే ఏకంగా అధికార పార్టీకి దిమ్మతిరిగింది. 'స్థానిక' ఎన్నికల్లో సిపాయి సుబ్రమణ్యం గెలుపే ఆ పార్టీకి 'తీపి'గా మిగిలింది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపికి పీడీఎఫ్‌కు మధ్య పోటీ ఉంటుందని టిడిపి గ్రహించింది. మూడో స్థానం దక్కితే ఎక్కువనుకుంది. అయితే టిడిపి సైతం ఊహించని విధంగా అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి 35వేల మెజార్టీతో గెలుపొందారు. ఇక భవిష్యత్ అంతా తమదేనన్న దీమాకు టిడిపి శ్రేణులు వచ్చేశాయి. ఇన్నాళ్లూ ఇళ్లకే పరిమితమైన ఆ పార్టీ శ్రేణులు రోడ్లపైకి వచ్చి సంబరాలు జరుపుకుని ఆనందోత్సాహాల్లో ఉన్నారు. అయితే వైసిపి ప్రత్యేక హోదా సాధించలేకపోవడం, రాజధాని సందిగ్ధత, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీల కోసం పోరాటాలు చేయకపోవడం యువత టిడిపి వైపు ఆశగా ఓటేసినట్లు అంచనా. 2014లో టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీలపై టిడిపి నోరు మెదపలేదు. అధికార, ప్రతిపక్షాలపై ప్రజల్లో ఈ వ్యతిరేకత ఉందన్నది వాస్తవం. ముఖ్యంగా ప్రతి ఏటా డిఎస్‌సి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో నిరుద్యోగుల్లో నిరాశ ఉంది. ఆ నిరాశను టిడిపి పూర్తిస్థాయిలో క్యాష్ చేసుకుంటుందా? లేదా? అన్నది అసెంబ్లీ ఎన్నికల్లో చూడాల్సిందే. ఇక జనసేన విషయానికి వస్తే కార్యాచరణ అస్పష్టతా లోపం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేసిన బిజెపి తనను గెలిపిస్తే ఏం చేస్తామన్నది మ్యానిఫెస్టోలో చెప్పలేకపోయింది. కనీసం డిపాజిట్ సైతం దక్కలేదు. ఇక పీడీఎఫ్ అభ్యర్థులు తాజా సీట్లను కోల్పోవడం ఈ ఏడాది 'చేదు'జ్ఞాపకంగానే మిగిలింది. అయితే పోరాట స్ఫూర్తితో మళ్లీ ఉద్యోగ ఉపాధ్యాయుల్లోకి, పట్టభద్రుల్లోకి వెళ్లేందుకు శ్రేణులు సిద్ధమయ్యాయి. తాజాగా జరుగుతున్న శాసనమండలిలో పీడీఎఫ్ ఎంఎల్‌సిలు అంగన్‌వాడీల సమస్యలపై నిలదీయాలని పట్టుబట్టడం గమనార్హం.

సింగపూర్ నుంచి శ్రీసిటీకి మరిన్ని పెట్టుబడులు

సత్యవేడు రూరల్ : చెన్నయ్‌లోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ మౌలిక సదుపాయాలు, సుస్థిరత, హరితహిత చర్యలు, ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు. రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానిస్తూ ఆగ్నేయాసియా దేశాల సంఘంలో భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య, పెట్టుబడి భాగస్వామిగా సింగపూర్ ఎదుగుతోందని, కాన్సుల్ జనరల్ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ ప్రాంతీయ డైరెక్టర్ శబరీష్‌నాయర్‌తో సహా అధికారుల బృందంతో కాన్సుల్ జనరల్ పర్యటనకు విచ్చేశారు.




నారా దేవాన్ష్ పుట్టినరోజుకు రూ.33లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుమల

తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ మంగళవారం పుట్టిన రోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారా కుటుంబం భారీ విరాళాన్ని అందజేసింది. తిరుమల కొండ మీద ఒకరోజు అన్నప్రసాద వితరణకు గానూ రూ.33 లక్షల విరాళాన్ని లోకేష్, బ్రాహ్మణి దంపతులు అందజేశారు. తిరుమలలో తరిగొండ వెంగమాంబ నిత్యాన్నప్రసాద వితరణ కోసం ఈ విరాళాన్ని లోకేష్ దంపతులు కేటాయించారు. ప్రతి ఏడాదీ దేవాన్ష్ బర్త్ డే సందర్భంగా తిరుమలలో ఒకరోజు అన్నదాన వితరణకు అయ్యే ఆ మొత్తం వ్యయాన్ని విరాళంగా ఇస్తూ వస్తోంది నారావారి కుటుంబం. ఈ ఏడాది ఆ ఆనవాయితీని కొనసాగించారు. తరిగొండ వెంగమాంబ నిత్య ప్రసాద వితరణ కేంద్రం భవనంలో నారా దేవాన్ష్ పేరు మీదుగా ప్రతి ఏడాదీ ఈ ఒక్కరోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆ నిత్య ప్రసాద వితరణ కేంద్రంలోని డిస్ ప్లే బోర్డులో దేవాన్ష్ పేరు కనిపిస్తోంది. తిరుమల శ్రీవారి భక్తులు తమ

అన్నప్రసాద వితరణ చేసిన టిటిడి



కుటుంబ సభ్యుల్లో ఎవరిదైనా పుట్టినరోజు ఉంటే టీటీడీ అన్న ప్రసాద వితరణకు ఇలా విరాళాలు ఇస్తుండటం మామూలే. కొందరు భక్తులు అన్న ప్రసాదానికి విరాళాలు ఇచ్చి తమ మొక్కుల్ని చెల్లించుకుంటూ ఉంటారు. చంద్రబాబు కుటుంబం గతంలో స్వయంగా ఒకసారి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

డిఎంహెచ్‌వో కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేస్తూ తిరుపతి డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు రాష్ట్ర నాయకురాలు ఆర్.లక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లపై పనిభారం అధికమయ్యిందని, సచివాలయ వ్యవస్థకు సంబంధం లేకుండా చూడాలన్నారు. ఆశా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రసూతి సెలవులు ఇవ్వాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, ఆరోగ్యశాఖ ద్వారా మాత్రమే పని చేయించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం



డిఎంహెచ్ఒ శ్రీహరికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.లక్ష్మమ్మ, ఎ.కృష్ణమ్మ, ఆర్.మణెమ్మ, కవిత, సుజాత, జ్యోతి, తులసి, నిర్మలమ్మ పాల్గొన్నారు.

అన్నమయ్య సామాజిక కవి : ఆచార్య కె.సర్వోత్తమరావు

ప్రజాశక్తి - క్యాంపస్



అన్నమయ్య సాహిత్యం విలక్షణమైందని, వారిని సామాజిక కవిగా, ఆలయకవిగా, అనుభూతి కవిగా పేర్కొనవచ్చని ఎస్వీయూ విశ్రాంతాచార్యులు ఆచార్య కె.సర్వోత్తమరావు అన్నారు. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగుతున్న శ్రీతాళ్లపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి కార్యక్రమాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు ఆచార్య సర్వోత్తమరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజ వికాసానికి అన్నమయ్య కీర్తనలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. తెలుగు కవులు ఎందరో అన్నమయ్య సాహిత్యం నుంచి స్ఫూర్తి పొందారన్నారు. తెలుగు, తమిళ, కన్నడ భాషా సాహిత్యాల్లో తగిన పరిజ్ఞానం కలిగి వైష్ణవ సంప్రదాయాలు తెలిస్తే గాని అన్నమయ్య సాహిత్యం అవగతం కాదన్నారు. ఎస్వీయు తెలుగు విశ్రాంతాచార్యులు దామోదరనాయుడు అన్నమయ్య వ్యక్తిత్వంపై ప్రసంగించారు. బాల్యం నుంచి శ్రీవారి పట్ల భక్తిని వెల్లడించిన భక్తుడు అన్నమయ్య అన్నారు. దైవానికి తప్ప మరెవ్వరికీ తలవంచని ధైర్యం అన్నమయ్య సొంతమని, అన్నమయ్య వ్యక్తిత్వంలోని వివిధ ఉత్తమ కోణాలను వివరించారు. రాజమండ్రికి చెందిన ఆచార్య అబ్బిరెడ్డి పేరయ్య నాయుడు అన్నమయ్య – ఆధ్యాత్మికత అనే అంశంపై ప్రసంగించారు. అన్నమాచార్యులు మోక్ష సాధన సామగ్రిలో భక్తిని ఉత్తమోత్తమంగా భావించారని తెలిపారు. భక్తిని, శరణాగతిని ఆలంబనగా చేసుకుని ఆధ్యాత్మికంగా పురోగమించడమే కాకుండా, తమ ఆధ్యాత్మిక కీర్తనలతో లోకానికి తరుణోపాయం చాటి చెప్పారని అన్నారు. నవవిధ భక్తిమార్గాలు, గీతాచార్యుని ఉపదేశాలను ప్రమాణంగా చేసుకుని ఆధ్యాత్మిక యానం సాగించారని తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రఘునాథ్ బందం గాత్ర సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ఉదయం 9 నుండి 10 గంటల వరకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఆర్.బుల్లెమ్మ గాత్ర సంగీతం నిర్వహించారు. మహతి కళాక్షేత్రంలో సాయంత్రం 6 నుండి రాత్రి 7 విశాఖకు చెందిన పంతుల రమ బందం గాత్ర సంగీతం నిర్వహించారు. రాత్రి 7.15 నుండి 8.30 గంటల వరకు అనంతపురానికి చెందిన పట్నం శివప్రసాద్ బందం కూచిపూడి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డా. విభీషణ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాతృ మరణాలపై డిఎంహెచ్‌వో సమీక్ష

ప్రజాశక్తి-తిరుపతి సిటి

జిల్లాలో జరుగుతున్న మాతృ మరణాలపై డిఎంహెచ్‌వో డాక్టరు శ్రీహరి అధ్యక్షతన మంగళవారం సమీక్ష నిర్వహించారు. స్థానిక డిఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 2023 ఏడాదిలో జిల్లాలో జరిగిన 4 మాతృ మరణాలపై సమీక్షించారు. మాతృమరణాలకు కారణాలను కమిటీ ద్వారా విశ్లేషణ చేశారు. మాతృమరణాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచించారు. ఈ కమిటీ సమావేశంలో డాక్టర్లు ప్రభావతి, శాంతకుమారి, రాధ, అరుణ, ప్రసన్న ఠాగూర్, మాలతీ, జయలక్ష్మి, అశోక్, జిల్లాలోని చింతవరం, పెళ్లకూరు, వివి.పాళెం, గోవింద పాలెం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలో 1197 మంది గైర్హాజర్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో 1197 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆర్ఐవో ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 44,119 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 42,922 మంది హాజరయ్యారని, 1197 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. వీరిలో 41,014 మంది జనరల్ విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 39,961 మంది విద్యార్థులు హాజరయ్యారని, 1053 మంది గైర్హాజరయ్యారని, ఒకేషనల్ కోర్సులో 3105 విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 2961 మంది హాజరయ్యారని, 144 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

మనిషి జీవనంలో అడవుల పాత్ర కీలకం : విసి ఆచార్య రాజారెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో మార్చి 19, 20, 21 తేదీల్లో అంతర్జాతీయ అడవుల దినోత్సవ సంబరాలు జరిగాయి. మెదటి రోజు సదస్సులు , రెండో రోజు విద్యార్థులకు "అడవుల వలన మానవాళికి ఆరోగ్యం" అనే అంశంపై వివిధ పోటీలు , మొక్కల నాటడం వాటి పరిరక్షణ విద్యార్థులకు అప్పగింత , మూడవరోజు ర్యాలీ, గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానంతోపాటు , సెనేట్ హాల్లో చెట్ల పరిరక్షణపై సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి మాట్లాడుతూ మానవుడి అభివద్ధి వక్షాలతో ముడివేసుకొని వుందని, ఆదిమానవుని కాలం నుండి నేటిదాకా అడవులు మనిషి జీవనంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటిని పదిలంగా కాపాడుకుని పర్యావరణాన్ని సంరక్షించుకోవలసిన అవసరం వుందన్నారు. తిరుపతిలోని సైన్స్ సెంటర్ డైరెక్టర్ సెల్వం, యస్వీ జూపార్క్ క్యూరేటర్ చైతన్య కుమార్ రెడ్డి అతిథులుగా వచ్చి పర్యావరణం –నీరు– చెట్లు– అడవుల గొప్పదనం వంటి విషయాలపై ఉపన్యసించారు. వాతావరణ సమతౌల్యత ప్రతిఒక్కరి కర్తవ్యమని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు, బాటనీ విభాగ సీనియర్ ఆచార్యులు సావిత్రమ్మ మాట్లాడుతూ వక్షాలపై ఎన్నోజీవరాసులు ఆధారపడి బతుకుతున్నాయని, అలాంటి చెట్లను రకరకాల కారణాలతో నరుకుతూ వెళితే మానవాళి మనుగడకి ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. విజేతలైన విద్యార్థులకు అతిథులచే బహుమతులందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హిల్స్‌ని ,సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య తులసీరామకష్ణారెడ్డి, ఆచార్య విజయ, డా. కామాక్షమ్మ, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.



అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్



ప్రజాశక్తి-రేణిగుంట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి శేషాచల అడవుల నుండి ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్ మరుదు పాండి వెళ్ళస్వామిని మంగళవారం అరెస్టు చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే వారి వద్ద సుమారు రూ.కోటి విలువచేసే ఎర్రచందనం దుంగలు, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పోలీసుల వివరాల మేరకు.. తిరుపతి జిల్లా పుత్తూరు సబ్ డివిజన్ నారాయణవనం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వారి సిబ్బందితో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అతివేగంగా పుత్తూరు నుండి నారాయణవనం వైపు ఒక బొలెరో వాహనం వస్తూ ఉండటాన్ని గమనించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. పోలీసులు రోడ్డుకు అడ్డంగా ఉండటాన్ని గమనించిన వాహనం మరింత వేగం పెంచే ప్రయత్నం చేసి తప్పించుకోవాలని చూశారని తెలిపారు. నారాయణవనం పోలీసులు పక్కా వ్యూహం ముందు అది కొనసాగలేదు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు వాహనంతో పాటు తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూర్ జిల్లాకు చెందిన మరుదు పాండి వెళ్ళస్వామిని అరెస్టు చేసి సుమారు రూ. 98 లక్షల విలువచేసే మేలు రకం 25 ఎర్రచందనం దుంగలు రూ. 5 లక్షల విలువచేసే బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో అంతర్జాతీయ ప్రధాన స్మగ్లర్ ముద్దాయి పరార్ అయ్యాడని ఎస్పీ వెల్లడించారు. పరార్ అయిన ఎర్రచందనం స్మగ్లర్ ప్రధాన నిందితుడని ఇతను శేషాచలం అడవిలో ఎర్రచందనం చెట్లను కూలీల సహాయంతో నరికి వాటిని బెంగ ళూరు, చెన్నై లో గల ప్రధాన స్మగ్లర్లకు అమ్ము తుంటాడని పట్టుబడిన డ్రైవర్ మరుదు పాండి వేళ్ళ స్వామి వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాల్లో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు అక్రమ రవాణాపై సమాచారం ఉంటే డయల్ 100 సమాచారం ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముద్దాయిని అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రివార్డులు అందజేసి అభినందించారు. అడ్మిన్ అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, ఎల్ అండ్ ఓ అడిషనల్ ఎస్పీ కులశేఖర్, క్రైమ్ అడిషనల్ ఎస్పీ విమల కుమారి, పుత్తూరు డిఎస్పి రామరాజు, పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్, నారాయణవనం, వడ మాలపేట ఎస్సైలు, నారాయణవనం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రేణిగుంట సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసు వార్షిక తనిఖీ



ప్రజాశక్తి-రేణిగుంట: వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం రేణిగుంట సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తమ పరిధిలో గల పాఠశాల, కళాశాల విద్యార్థులలో పరివర్తన చెందించి మాదకద్రవ్య రహిత ప్రాంతంగా మారే విధంగా కషి చేయాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల ఆ విద్యార్థులకు ఒక నిండు జీవితాన్ని ఇచ్చిన వాళ్ళం అవుతామన్నారు. రేణిగుంట సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్ తనిఖీలో భాగంగా ఎస్సీ ఎస్టీ కేసులు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులపై దష్టి సారించి వాటిని త్వరిత గతిన పరిష్కరించి, బాధితులకు సరైన న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి రామచంద్ర, డిసిఆర్బి సిఐ చంద్రశేఖర్ పిళ్ళై, రేణిగుంట డిఎస్పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు అండగా నిలవాలి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఫిర్యాదుదారులకు పోలీస్ స్టేషన్లు, పోలీసులు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఏర్పేడు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి బాధితులకి సరైన న్యాయం చేయాలన్నారు. సైబర్ నేరాలు, మహిళలపై అఘాయిత్యాలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి రామచంద్ర, సిఐ లు చంద్రశేఖర్ పిళ్ళై తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన మామిడి చెట్ల పరిశీలన

ప్రజాశక్తి-రేణిగుంట: రాష్ట్ర కషి విజ్ఞాన వ్యవసాయ కేంద్రంలో ఏనుగులు విధ్వంసం సష్టించాయని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రాత్రి రాస్-కషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ క్షేత్రంలోకి ఏనుగుల గుంపు ప్రవేశించి వివిధ వ్యవసాయ ఉద్యాన పంటలలో నష్టాన్ని కలుగజేశాయన్నారు. మామిడిలో సుమారు 15 సంవత్సరాల వయసు గల 250 మొక్కల వరకు ఏనుగుల వలన నష్టం కలిగిందని తెలిపారు. ఎకరా వేరుశనగ విత్తనోత్పత్తి క్షేత్రం, ఎకరా సంపంగి, 1.5 ఎకరాల మిరప, 0.5 ఎకరాలో బంతి టెంకాయ చెట్లకు ఏనుగుల గుంపు నష్టం కలుగజేయడం జరిగిందన్నారు. వివిధ పంటలకు ఏర్పాటు చేసిన డ్రిప్ పైపులు గేట్ వాల్వ్, మోటార్లు స్టార్టర్స్ లను నష్టం జేయడం జరిగిందని తెలిపారు. ఏనుగుల వలన కలిగిన నష్టం సుమారు 2.0 లక్షల వరకు వుంటుందని తెలిపారు. ఏనుగుల వలన కలిగిన నష్టాన్ని ఫారెస్ట్ అధికారులకు, జిల్లా వ్యవసాయ ఉద్యాన అధికారులకు, మైక్రో ఇరిగేషన్ విద్యుత్తు అధికారులకు కూడా తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఫారెస్ట్ అధికారులు వ్యవసాయ అధికారులు కూడా క్షేత్రాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

దొర చెరువులో గుర్తుతెలియని శవం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని పసుప త్తూరు పంచాయతీ మార్జేపల్లి గ్రామం సమీపన దొర చెరువులో గుర్తు తెలియని శవాన్ని చూసి స్థానిక వీఆర్ఏ సుబ్రహ్మణ్యం తెలియ జేయగా అతను స్థానిక పోలీసులకు సమాచారం అందజేయక పోలీసులు సంఘ టన స్థానం చేరుకొని శవాన్ని వెలికి తీసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ రెడ్డి తెలియ చేశారు చనిపోయిన వ్యక్తి పురుషుడని ఇతనికి 30 నుండి 40 సంవత్సరంలోపు వయస్సు ఉంటుందని నీలి చుక్క మెరూన్ కలర్ డ్రాయర్ తో ఉన్నాడని తెలియజేశారు

ఇళ్లు కూల్చివేత



ప్రజాశక్తి-రేణిగుంట: మండలంలోని తూకివాకం పంచాయతీ ఎర్రం రెడ్డి పాలెం గ్రామంలో వివాదాస్పద స్థలంలో ఉన్న రేకుల షెడ్డు ఇంటిని ఆ పంచాయతీకి చెందిన ఒక నాయకుడు అనుచరులు కూల్చి వేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం ఈ స్థలంలో పంచాయతీకి చెందిన సుమారు 40 మంది యువకులు ఒక జెసిబి సాయంతో ఇక్కడ చేరుకొని బీభత్సం సష్టించి స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. సర్వేనెంబర్ 527 ఉన్న రెండున్నర ఎకరాల భూమికి ఉన్న ప్రహరీని పూర్తిగా నేలమట్టం చేసి ఎవరైనా దగ్గరికి వస్తే అంతు చూస్తామని హెచ్చరించారు. బాధితులు వెంటనే గాజులమండ్యం పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చే సమయానికి ఇక్కడ చేయాల్సిన నష్టం చేసి వెళ్లిపోయారు. దీంతో బాధితులు లబో దిబో అంటున్నారు.

మహిళా సాధికారతే సంజీవన్న లక్ష్యం

ప్రజాశక్తి-నాయుడుపేట: మున్సిపాలిటీ 2వవార్డులోని ఎన్ఎస్ఆర్ కాలనీలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమంలో మంగళవారం అతిథిగా మునిసిపల్ కౌన్సిలర్ నాగార్జున పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, సూళ్ళూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య లక్ష్యమన్నారు. సచివాలయ కన్వీనర్ గూటూరు హజరత్, డ్వాక్రా సంఘాల గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టునూ పొదుపు చేద్దాం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: జలమే జీవనాధారమని, నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదని కావున ప్రతి ఒక్కరూ నీటిని వధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. మంగళవారం గిరిజన సంక్షేమ పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన కార్యక్రమంలో రాఘవేంద్ర పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఎం మురుగేష్ రెడ్డి, ప్రిన్సిపల్ బి రాఘవరావు, వైస్ ప్రిన్సిపల్ అజంతా పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలం గొల్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పుత్తూరు డిప్యూటీ విద్యా శాఖాధికారి రఘురామయ్య మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం గురించి ఆయన విద్యార్థులను ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా మంగళవారం పంపిణీ చేసిన పులిహోరను రుచి చూసి సంతప్తి వ్యక్తం చేశారు. రాగి జావ పంపిణీ కార్యక్రమం గురించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఎంఇఒ తిరుమల రాజు, ప్రధానోపాధ్యాయులు మునిరత్నం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తిరుపతి టౌన్ అక్కారంపల్లి డి.నెం.22-6-54లో కాపురముండు యం. దామోధర్ రెడ్డి గారి కుమారుడు యం. సతీష్ తరపున యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ తేది 11-03-2023వ తేదీన తిరుపతి సబ్ రిజిష్టర్ ఆఫీస్ నందు వచ్చుచుండగా డాక్యుమెంట్ నెం. 3597/2006 తేది 21-06-2006 మరియు 6106/2008 తేది 29-11-2008 సదరు ఒరిజినల్ లింక్ పత్రములు దారిపోయినవి. సదరు విషయమై 20-03-2023వ తేది తిరుపతి మీ సేవా కార్యాయలం నందు పోలీసు కంప్లైయింట్ ఇవ్వడమైనది. సదరు పత్రములు ఎవ్వరికైననూ దొరికిన యెడల నా క్లయింటుకు గాని లేక నాకు గాని చేర్చిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును. అట్లు కాకుండా సదరు డాక్యుమెంట్ ద్వారా ఎవ్వరికైననూ ఎలాంటి క్రయ, విక్రయ అగ్రిమెంట్ చేసిన యెడల అట్టివి చట్టరీత్యా ఎంతమాత్రము చెల్లనేరవు అట్టి వారిపై నా క్లయింట్ తీసుకును సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

ఎ. సురేష్, అడ్వకేట్
ఎస్.టి.వి.నగర్, తిరుపతి. సెల్: 9246997297

ఎర్రచందనం దుంగలు స్వాధీనం



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: భాకరాపేట చామలరేంజ్ అటవీ పరిధిలో జరిపిన దాడిలో మంగళవారం ఉదయం ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్టు చేసినట్టు టాస్క్ ఫోర్సు డీఎస్పీ మురళీధర్ తెలిపారు. ఆర్ఐ (ఏఆర్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు టీమ్ భాకరాపేట రేంజ్, చామల ఈస్ట్ బీట్, నాగపట్ల సెక్షన్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. అన్నదమ్ముల బండ వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిలో ఒకరిని పట్టుగోలిగారు. ఆ వ్యక్తి తిరుపతి పేరూరు గ్రామం శ్రీనివాసపురంకు చెందిన సిద్దారపు శ్రీనివాసులురెడ్డిగా గుర్తించారు. అతనితో పాటు వచ్చిన రేణిగుంట కుర్రకాలువకు చెందిన మణికంఠ, కర్నాటకకు చెందిన వశీం పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపులు చేపట్టారు. శ్రీనివాసులురెడ్డిపై గతంలో ఐదు కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈదాడిలో 205 కిలోల బరువు గల 9 దుంగలను స్వాధీనం చేసుకున్నట్టు, వీటి విలువ రూ. 2 లక్షల వరకు వుంటుందని తెలిపారు. ఈ కేసును సీఐ చంద్రశేఖర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

ప్రజాశక్తి-రొంపిచెర్ల: పేకాట ఆడుతున్న ముగ్గురు జూదారులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.3,800 స్వాధీనం చేసుకున్నట్లు రొంపిచెర్ల ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు రొంపిచెర్ల మండలం చిచ్చిలి వారి పల్లి గ్రామపంచాయతీలో తోప్పిరెడ్డి గారి పల్లి సమీపంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి దాడి చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసామని తెలిపారు. మరో ఒక వ్యక్తి పరారీలో ఉన్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ఉగాది శుభాకాంక్షలు
వేసవితాపానికి ఉపశమనం
ఎయిర్ కూలర్స్,
ఇప్పుడు అతి తక్కువ ధరల్లో
రాయలసీమ ఏజెన్సీ
0877-2251399, 2254477
Dr.No.19.8.153, Rayalaseema Road,
Air By Pass Road, Tirupati.
&
D.No. 50, Nethaji Road,
Tirupati.

శోభకృత్ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
పలమనేరు పట్టణ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు బంధుమిత్రులకు
హృదయపూర్వక శుభకృత్ నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని
పలమనేరు

రూ.300 కోట్లు లంచం ఇస్తేనే...

రిజిస్ట్రేషన్లకు గ్రీన్‌సిగ్నల్..?

'మేం అధికారంలోకి రాగానే ప్రజల కష్టాలు తీరుస్తాం.. ఏ ఒక్కరి కంట కన్నీరు రానివ్వం. చంద్రగిరి నియోజకవర్గ దామినేడు బాధితుల భూ సమస్యపై ప్రభుత్వం వైపు నుంచి రిజిస్ట్రేషన్లపై ఉన్న నిషేధం ఎత్తివేస్తూ స్పష్టమైన ఆదేశాలు ఇస్తాం' అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రల సందర్బంగా చెప్పి నాలుగేళ్లయినా సొంత స్థలాలు ఉన్నప్పటికీ వాటికి రిజిస్ట్రేషన్లు చేయించుకునే అవకాశం కల్పించకుండా దీర్ఘకాలిక సమస్యను ప్రభుత్వం నాన్చుతూనే ఉంది. ఫలితంగా పిల్లల పెళ్లిళ్లు చేయలేక, అవసరాలకు అమ్ముకునే పరిస్థితి లేక 15 ఏళ్లుగా దామినేడు బాధితులు మానసిక వేదనకు గురవుతున్నారు. తమకు ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు.

'మీ ఆస్తులన్నీ కలిపి రూ.600 కోట్లు.. అందులో సగం రూ.300 కోట్లు లంచంగా ఇస్తే మీ భూములకు రిజిస్ట్రేషన్ చేయించే బాధ్యత నాది.. ప్రభుత్వం నుంచి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని జీవో తెప్పిస్తా.. ఇదంతా చిటికెలో పని.. వాటాల కోసం అక్రమార్కులు అడ్డకట్ట వేస్తున్నారు.. మీ వాటా మీరిస్తే మా పని మేం చేస్తాం' తాజాగా ఓ ఉన్నతాధికారి దామినేడు బాధితుల ప్రతినిధులతో బేరసారం మొదలుపెట్టారు.

ప్రభుత్వానికి పట్టని దామినేడు బాధితుల గోడు

త్రిశంకుస్వర్గంలో 2,500 కుటుంబాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి నడిబొడ్డున కలెక్టరేట్‌కు కూతవేటుదూరంలో దాదాపు 600 కోట్ల రూపాయల విలువైన 198 ఎకరాల భూమి ఉంది. ఈ స్థలాల విక్రయాలపై రిజిస్ట్రేషన్లలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా తమకు తెలపాలని అప్పట్లో ప్రజలు కోరగా సాక్షాత్తు రెవెన్యూ అధికారులే ఎటువంటి అభ్యంతరం లేదని, రిజిస్ట్రేషన్లు నిరంతరాయంగా చేసుకోవచ్చని తెలిపారు. అధికారుల భరోసాతోనే దామినేడు ప్రజలు 2008 వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేసుకుంటూ ప్రభుత్వానికి కోట్ల రూపాయలలో పనులను రిజిస్ట్రేషన్ చార్జీలను చెల్లించారు.

అయితే రాజకీయ పార్టీల పెద్దల మధ్య ఏర్పడిన వివాదం కారణంగా 2008 నుంచి ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే ఇక్కడి భూములన్నీ ప్రభుత్వానికి సంబంధించినవని పేర్కొంటూ వీటిపై రిజిస్ట్రేషన్లను నిలుపుదల చేస్తూ మెమో జారీ చేశారు. ఈ విషయమై దామినేడు నివాస స్థలాల ప్రజలు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఇది ప్రభుత్వానికి సంబంధించినవి కావని, ప్రైవేట్ లేఔట్‌ల ద్వారా విక్రయించిన స్థలాలని, వీటిపై ఉన్న రిజిస్ట్రేషన్ల నిషేధాన్ని తొలగించాలని లోకాయుక్త సూచించింది. అయితే తిరుపతి రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రభుత్వానికి సరైన రీతిలో ప్రతిపాదనలు పంపకుండా కాలయాపన చేస్తూనే ఉన్నారు. ఏళ్ల తరబడి నిమ్మకు నీరెత్తినట్లు ఉండిపోయారు. పాలకుల, ప్రభుత్వ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కారణంగా దామినేడు భూముల రిజిస్ట్రేషన్ సమస్య గత 15 ఏళ్లుగా వివాదాల మధ్య నలుగుతూనే ఉంది. ముఖ్యమంత్రులకు, మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నో విధాలుగా మొరపెట్టుకుంటూ కాళ్లు అరిగేలా జీవితాలు కుంగిపోయేలా తిరుగుతున్నప్పటికీ ప్రభుత్వం కనికరించలేదు. 1963 నుంచి 2008 వరకూ క్రయవిక్రయాలు జరిగి రిజిస్ట్రేషన్లు చేసుకున్న భూములకు, 2008 తరువాత ఏమి అభ్యంతరాలని దామినేడు బాధితుల సూటి ప్రశ్న. దామినేడు ఇళ్ల నివాస స్థలాలు ప్రభుత్వానికి చెందినవి కావని, ప్రైవేట్ స్థలాలని స్పష్టంగా ఉన్నా రిజిస్రుష్టేషన్లపై నిషేధం ఏంటని వారు వాపోతున్నారు. ప్రతిపక్ష, అధికార పక్షాలు రెండూ వీరి గోడు పట్టించుకున్న పాపాన పోలేదు. నియోజకవర్గ ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వీరి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పెద్దలతో దామినేడు హౌస్‌ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులను తనతో పాటు రాజధానికి తీసుకెళ్లి మాట్లాడించారు. ఇంకేముంది తమ సమస్య పరిష్కారమైనట్లేనని బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్న తరుణంలో ఓ సబ్ రిజిస్ట్రార్ ఒకటి కాదు, రెండు కాదు 300 కోట్ల రూపాయల లంచం అడుగుతూ ఇది పాలకులకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు ఇస్తే వెంటనే పని అయిపోతుందని తాజాగా బేరసారాలు ఆడటం దామినేడు బాధితులను కలచివేసింది. దీంతో ఏమి చేయాలో పాలుపోక లంచం ఇచ్చుకోలేక, ఆస్తులను అమ్ముకోలేక దామినేడు బాధితులు 'మీడియా'కు మొరపెట్టుకున్నారు.

ఆ భూములు మావే

పోలూరు తులసీప్రసాద్, దామినేడు ప్లాట్స్ అండ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు



ఆ భూములు మావే. 1947 ముందు నుంచి తాతముత్తాతలు వ్యవసాయం చేసుకుంటూ ఉండేవారు. 2008 వరకూ ఆ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. రియల్ ఎస్టేటర్లు వెంచర్లు వేసి మరీ క్రయ విక్రయాలు చేశారు. 2015 నుంచి 22ఎ కింద భూముల రిజిస్ట్రేషన్ చేయకుండా నిషేధం విధించారు. మేం మొత్తం 2500 మంది ఉన్నాం. పాత రికార్డులతో సహా అన్ని ఆధారాలూ మా దగ్గర ఉన్నాయి. గతంలో టిడిపి, ఇపుడు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పాలకులకు చెప్పినా పరిష్కారం కాలేదు. అధికారులు జోక్యం చేసుకుని లంచాలు అడుగుతున్నారు.

సమస్య వాస్తవమే

లోకేశ్వరి, అర్బన్ తహశీల్దార్

దామినేడు భూ బాధితుల సమస్య వాస్తవమే. సమస్య పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. సిసిఎల్ దగ్గర ఫైల్ ఉంది. త్వరలోనే పరిష్కారం అవుతుందని అనుకుంటున్నాం.



రిజిస్ట్రేషన్లు జరగకుండా ఉన్న దామినేడు స్థలాలు

AMA School of Medicine, Makati
Metro Manila, Philippines

AMA Fees for 6 years BSMD-Program, Philippiness (After 12 Grade)

	BS Psychology		MD Course				
	1st Year	3 Months	1st Year	2nd Year	3rd Year	4th Year (18 Months)	Total
Fees in PHP	3,00,000	2,00,000	2,50,000	2,50,000	1,50,000	1,50,000	13,00,000
PHP to INR	1.50	1.50	1.50	1.50	1.50	1.50	1.50

కేవలం 20 లక్షలతో యం.బి.బి.యస్‌ను కాలేజీ ఫీజుతో పూర్తి చేసే అవకాశం
బి.యస్సీ నర్సింగ్ చేసే పిల్లలకు 16 లక్షలు యం.బి.యస్ చేసే అవకాశం.
అడ్మిషన్లు జరుగుచున్నవి : 2022-2023
బ్యాంకు లోను తీసి ఇవ్వబడును.

Philippines

Dream Bright Future Global Services
Senior Education Consultant : Mr. Shakthish Annadurai
HO : No. 102, PMG Complex, 1st Floor, South Usman Road, T.Nagar, Chennai - 600 017
E-mail : dreambrightfutureglobal@gmail.com
Website : www.dreambrightfuture.com
Philippines Operational Support : South Star Plaza, Osmena Highway, Bangkal (1233), Makati, Manila, Philippines
Our Channel Partner Offices :
Hyderabad, Bangalore, Tirupati, Kolar, Nellore, Vijayawada, Guntur, Tiruchirappalli, Tiruvannamalai
Tirupati Cell No.9347148998





మనోధైర్యాన్ని కల్పించడమే మా లక్ష్యం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నేడు సమాజంలో ప్రతి ఒక్కరూ జీవనశైలిలో వివిధ రకాల అవరోధాల వల్ల వాటిని సర్దుబాటు చేసుకోకపోవడంతో మానసిక రుగ్మతలకులోనై ఆవేశ పూరిత నిర్ణయాలతో విలువైన జీవితాన్ని కోల్పోయే పరిస్థితులు నెలకొంటున్నాయని, అటువంటి వారికి మనోధైర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ సలహాదారు వీర కిరణ్ స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచితంగా కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తూ మానసిక ప్రశాంతతను కల్పించే లక్ష్యంతో ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ తిరుపతి శాఖను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 23న తిరుపతి నగర పరిధిలోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ప్రారంభించనున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ముఖ్యంగా విద్యార్థుల్లో మానసిక ఆందోళనతో ఆవేశపూరితమైన నిర్ణయాలు తీసుకుంటూ జీవితాన్ని కోల్పోయే పరిస్థితులు తెచ్చుకుంటున్నారని, అటువంటి వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. మరికొందరు ఆవేశంలో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి నేరాలకు పాల్పడే పరిస్థితులు సమాజంలో నేడు నిత్య కత్యమవుతున్నాయన్నారు. సరైన మార్గ నిర్దేశం లేకపోడం సమాజానికి ఎంతో అవసరమైన విద్యావంతులు కూడా బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ సేవలను ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు. అధ్యక్షులు రాధా, ప్రధాన కార్యదర్శి రేవతి, కోశాధికారి మౌనిక, ఉపాధ్యక్షులు రామానుజమ్మ, నీలావతి, సంయుక్త కార్యదర్శి అప్పారావు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వాషింగ్‌మెషిన్ వితరణ



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కామిశెట్టి చిన్నపుల్లయ్య (కెపిసి ప్రాజెక్ట్స్ లిమిటెడ్) ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి రూరల్ వేదాంతపురం అగ్రహారంలోని తెలుగుతల్లి వృద్ధాశ్రమానికి రూ.20 వేల వాషింగ్ మెషిన్‌ను ఫౌండేషన్ ఛైర్ పర్సన్ గాజుల రేవతి, నటరాజన్, సేఫ్టీ మేనేజర్ రామకృష్ణ, ప్రాజెక్టు మేనేజర్ ప్రసాదరావు, డిజిఎం శ్రీధర్‌లు అందజేశారు. కెసి పుల్లయ్య 11వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజినీర్ సురేంద్ర, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీరామలో ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ అడవుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. జాతీయ సేవ విభాగం వాలంటీర్స్ అన్నస్వామిపల్లె గ్రామంలోని పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అడవులు, వాటి పరిరక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించి, పాఠశాల పరిసరాల్లో సుమారు 20 మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపల్ కె.జయచంద్ర మాట్లాడుతూ మనం పీల్చే గాలి మొక్కల నుంచే వస్తుందని, వన్యప్రాణుల మనుగడ కోసం మనందరం అడవులని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద కుమార్ రెడ్డి, విభాగాధిపతి జి.లక్ష్మీ కాంత్, జాతీయ సేవ విభాగం కన్వీనర్ ఎస్.చక్రీధర్ పాల్గొన్నారు.

రూ.6.70 కోట్లతో సప్తగిరికాలనీ అభివృద్ధి

'ప్రజాశక్తి'తో ఉపసర్పంచి అశోక్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలో గతంలో పోల్చుకుంటే శెట్టిపల్లి పంచాయతీ నుండి చిన్న పంచాయతీలుగా ఏర్పడ్డ మంగళం, తిరుమలనగర్, సప్తగిరి కాలనీ, రణధీరపురం పంచాయతీలు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సారథ్యంలో, తిరుపతి రూరల్ మండల ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో వేగంగా అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నాయి. సప్తగిరి కాలనీ పంచాయతీ ఏర్పడిన నాటి నుండి దఫాలుగా నిధులు సమకూర్చుకొని పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను సమకూర్చుతున్నామని పంచాయతీ ఉప సర్పంచ్ వసంత అశోక్‌కుమార్ రెడ్డి ప్రజాశక్తితో చెప్పారు. సప్తగిరి కాలనీ పంచాయతీగా ఏర్పడిన నాటి నుండి అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రజాశక్తికి వివరించారు.

క్షేత్రస్థాయి పరిపాలన కోసం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రజలకు సమస్యలు ఎక్కడుంటే అక్కడే పరిష్కరించబడాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, సప్తగిరి కాలనీ పంచాయతీలో రూ.40 లక్షలతో సచివాలయ భవనం, రూ.17.5 లక్షలతో వెల్‌నెస్ సెంటర్, రూ.14 లక్షలతో వివో భవనం నిర్మించామన్నారు. దీని ద్వారా స్థానిక ప్రజలకు ప్రభుత్వ సేవలను, సంక్షేమ పథకాలను అందించనున్నామన్నారు.



కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అశోక్‌కుమార్‌రెడ్డి

15వ ఆర్థిక సంఘం నిధులు

రాష్ట్ర ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలను అందించిందని, అందులో భాగంగా రూ.10 లక్షలు సప్తగిరి కాలనీ పంచాయతీకి వచ్చాయన్నారు. ఈ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు జోడించి సిసి రోడ్లు నిర్మాణం చేశామన్నారు. పంచాయతీ నిధుల నుండి రూ.11.60 లక్షలతో నూతనంగా రెండు బోర్లు వేసి కాలనీలకు పైపులైనును ఏర్పాటు చేసి తాగునీటి అవసరాలు తీర్చగలిగామన్నారు.

జల్‌జీవన్ మిషన్‌తో...

సప్తగిరి కాలనీ గ్రామ పంచాయతీ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడానికి ఎంతో కృషి చేసి కేంద్ర ప్రభుత్వం నుండి జల్ జీవన్ మిషన్ ద్వారా కోటి 13 లక్షల ఏడు వేల రూపాయలను కేటాయించుకొని 90 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకు(దాదాపుగా పూర్తయింది), 60 వేల లీటర్ల సామర్థ్యంతో మరో ఓవర్ హెడ్ ట్యాంకు(నిర్మాణ దశలో ఉంది) నిర్మిస్తున్నామన్నారు. వీటికి నీటి పంపు చేసి విద్యుత్ అవసరం లేకుండా ప్రజలకు నీటిని సరఫరా చేయనున్నామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటి అవసరాల కోసం 3 బోర్లను ఇప్పటికే వేశామన్నారు. ఇవే కాకుండా సచివాలయంకు వారివారి పనుల నిమిత్తం వచ్చే వారికోసం కామన్ సానిటరీ కాంప్లెక్స్‌ను కేంద్ర నిధులు రూ.3 లక్షలతో నిర్మించామన్నారు. రూ.34.40 లక్షలతో జగనన్న సమావేశ మందిరం నిర్మిస్తున్నామన్నారు. ఈ సమావేశపు నిర్మాణ పనులు 40 శాతం ఇప్పటికి పూర్తయ్యాయి. రచ్చబండ రూ. 4 లక్షలతో నిర్మించామన్నారు. మొత్తం ఇప్పటి వరకు రూ.6.70 కోట్ల నిధులను ఎమ్మెల్యే భాస్కర్‌రెడ్డి, ఎంపిపి మోహిత్ రెడ్డి సహకారంతో కేటాయించుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేయగలిగామన్నారు. రాబోవు కాలంలో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలను చేయడానికి సిద్ధమని చెప్పడానికి సంతోషంగా ఉందని అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

వయసు మీదపడ్డా తరగని ఆత్మవిశ్వాసం

నమ్మకంతో నూనె అమ్మకం - ఒకరి మీద ఆధారపడను-మేకలవారి క్రిష్ణయ్య

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆయన వయస్సు 87 సంవత్సరాలు. చిన్ననాటి నుండి ఎవ్వరిని ఎదురుచూడక కష్టించే మనస్తత్వం ఆయన సొంతం. ఎనిమిది పదుల వయస్సులోనూ చంద్రగిరి మండలం నరసింగాపురం నుండి ప్రాచీన పద్ధతుల ద్వారా తీసిన గానుగ ఆడిన ఆవనూనె, వేపనూనె, ఆముదం, మంచి నూనెలను 25 వయస్సు వచ్చిన నాటి నుండి విక్రయిస్తూ కంటి చూపు మందగించిన నేటి సమాజంలో ఉన్న వారిపై నమ్మకం ఉంది అంటూ నూనె అమ్మకాలు చేస్తున్న నరసింగాపురంకు చెందిన మేకలవారి క్రిష్ణయ్యపై ప్రజాశక్తి కథనం. నేటి సమాజంలో పుట్టిన బిడ్డలు తలిదండ్రుల పట్ల ఏమాత్రం భాధ్యతగా నడుచుకుంటున్నారో, వారి వృద్ధాప్యంలోను తొంగి చూడని వారిని నేడు సర్వసాధారణంగా మనం చూస్తుఉంటాం. కాని 87 ఏళ్ల వయస్సులోనూ తనకి కూడుబెట్టిన వృత్తినే దైవంగా భావించి కళ్ళు కూడా సరిగా కనబడని వయస్సును లెక్కచేయ్యక, నోటిలో ఒక్క పన్ను కూడ లేని క్రిష్ణయ్య మూడు లీటర్ల నూనెను నెత్తినబెట్టుకొని " అమ్మా నూనే " అంటూ వీదులెంబడి తిరుగుతూ వ్యాపారం చేసుకొంటూ కాలంతో పోరాడుతున్నాడు. క్రిష్ణయ్యకు నూనే కొలమానం కూడా సరిగా కంటికి కనబడదు, వారు ఏ నోటు ఇచ్చారో కూడా తెలియదు ఆయనకు. అయితే ఎవరైన నూనే అడిగితే వారినే కొలుచుకోని పోసుకో మంటానంటున్నాడు క్రిష్ణయ్య. ఎవరైనా మోసం చేస్తే అని ప్రజాశక్తి క్రిష్ణయ్యను ప్రశ్నించగా ' నేను జనాలపై నమ్మకంతో వ్యాపారం చేస్తున్నా, వారి అవసరాలకు నూనెను అమ్ముతున్నా' అంటూ నవ్వుతో బుట్టచేత బట్టుకొని నూనెమ్మడానికి బయలుదేరిపోయాడు క్రిష్ణయ్య.



దళిత శాసనసభ్యులపై దాడి దారుణం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అసెంబ్లీ సాక్షిగా దళిత శాసనసభ్యులపై దాడి చేసి అవమానపరచడం, దాడికి పాల్పడ్డ వారే తమపై దాడి జరిగిందని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చెప్పడం దారుణమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అన్నదమ్ములుగా మెలుగుతున్న మాల మాదిగలను వర్గీకరణ పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి వేడుక చూసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. దళితులంటే చంద్రబాబునాయుడుకు ఇష్టం లేదని, గతంలో కూడా దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని వ్యాఖ్యలు చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు, అచ్చెన్నాయుడు డైరెక్షన్‌లోనే దళిత శాసనసభ్యులు సుధాకర్ పై ఎమ్మెల్యే వీరాంజనేయులు దాడికి పాల్పడ్డారన్నారు. ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిని కూడా పరుష పదజాలంతో దూషించడం దళితుల పట్ల టిడిపికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. దళితులను చులకనగా చూస్తూ ఇలాంటి ఘటనలు పునరావతమైతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.


శ్రీ చైతన్య స్కూల్లో ఉగాది సంబరాలు



ప్రజాశక్తి-కోట: మండలంలోని శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తుగా ఉగాది పండుగ సంబరాలను విద్యార్థులతో కలసి ఉపాధ్యాయ బందం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెంకటసుధీర్ మాట్లాడుతూ తెలుగు సంవత్సర ప్రారంభాన్నే ఉగాదిగా జరుపుకుంటారని, తెలుగు సాంప్రదాయం ఎంతో విశిష్టతను సంతరించుకున్నదని తెలియజేశారు. జీవితంలో ఎదురయ్యే విషయాలను షడ్రుచుల సమ్మేళనం వలె ఆస్వాదించే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని డీన్ శివయ్య, ఇన్‌ఛార్జులు వినీల, హరిత విద్యార్థులకు సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడిచేశారు.

ఎస్వీసీఈలో...

తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో మంగళవారం ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ వస్త్రధారణలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు కనువిందు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉగాది విశిష్టతను తెలియజేస్తూ పలు రకాల పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, ఛైర్మన్ గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం పాల్గొన్నారు.



'స్పందన' అర్జీలపై దృష్టి సారించాలి



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: మండల పరిషత్ కార్యాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ సీఈఓ పి.ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలపై వెంటనే స్పందించి తగుచర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పలు రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేసి సంతప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పర్సనల్ రిజిస్టర్‌ను మెయింటైన్ చేయాలన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హౌసింగ్ నిర్మాణాల ప్రగతిని పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కల్పన, హిమబిందు, యోగేష్, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి రోజా పరామర్శ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మునెయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి ఆర్కే రోజా మంగళవారం మునెయ్య ఇంటికి వెళ్లి ఆయన తల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మంత్రి వెంట మున్సిపల్ ఛైర్మన్ హరి, కౌన్సిలర్ జ్యోతి, చిట్టిబాబు, సుబ్రహ్మణ్యం, మున్సిపాలిటీ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

'రాగిజావ'తో రక్తహీనతకు చెక్

'గోరుముద్ద'లో మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, తిరుపతి టౌన్

'ప్రభుత్వ బడుల్లో చదువుతున్నామని గర్వంగా చెబుతున్న రోజులని.. రాగిజావతో రక్తహీనతకు చెక్ చెప్పవచ్చు' అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. మంగళవారం నుంచి 2,299 పాఠశాలల్లో గోరుముద్ద' కార్యక్రమంలో అదనంగా రాగి జావ అందించనున్నట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి చెప్పారు. 'గోరుముద్ద'లో భాగంగా మరో పోషక ఆహారం రాగి జావ అందించే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించగా వర్చువల్ విధానంలో కలెక్టరేట్‌లో మంత్రి, కలెక్టర్, బడిపిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. మంత్రి ఆర్‌కె రోజా మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో గౌరవంగా బతకాలని ముఖ్యమంత్రిగా సంతకం చేసిన మొదటిరోజు నుంచి జగన్మోహన్‌రెడ్డి ఆలోచిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రూ.450 కోట్లతో మధ్యాహ్న భోజనం అమలు చేస్తే మెనూలో మార్పు చేస్తూ రూ.1824 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. బెల్లం కలిపిన రాగిజావను వారంలో మూడు రోజులు అదనంగా అందించడానికి మరో రూ.86 కోట్లు ఖర్చు చేస్తూ రూ.1910 కోట్ల వ్యయంతో 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మందికి అందించేలా ప్రారంభించారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో ఉండే పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉత్సాహంతో చదువులోనూ, క్రీడల్లోనూ రాణిస్తారన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధించి 2,299 పాఠశాలల్లో 1,55,577 మంది పిల్లలకు రాగి జావ వారంలో మూడు రోజులు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఇఒ శేఖర్ పాల్గొన్నారు. తిరుపతి నగర పాలక పాఠశాలల్లో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు. శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నగర పాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 'థ్యాంక్యూ జగన్ మావయ్య' అంటూ విద్యార్థులు చప్పట్లు కొట్టారు. రాగుల్లో పొటాషియం, మినరల్స్, బెల్లం ఐరన్ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్, కార్పొరేటర్ బసవ గీత, వైఎస్ఆర్‌సిపి నాయకులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. పట్నూలువీధిలో కార్పొరేటర్ బస్వా గీత చేతుల మీదుగా అందించారు. ప్రధానోపాధ్యాయులు మునికృష్ణనాయుడు, బసవా బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు జయంతి పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: మండలంలోని గొల్లపల్లి హైస్కూల్‌లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం 'జగనన్న గోరుముద్ద' లో విద్యార్థులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా చేతుల మీదుగా రాగి జావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ రఘు రామయ్య, ఎం.ఈ.ఓ తిరుమల రాజు, పుత్తూరు మండలం ఎంపీడీవో ఇందిరమ్మ, ఎంపీపీ మునివేలమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్య సౌకర్యార్థం ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న సమయంలో జగనన్న గోరుముద్దలో భాగంగా అమలు చేసిన రాగి జావ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించారు. ఈ క్రమంలోనే నేలపట్టు గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో నేలపట్టు సర్పంచి కర్లపూడి రామయ్య చేతుల మీదగా విద్యార్థులకు రాగి జావ అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ మీరయ్య, అంగన్‌వాడీ టీచర్ మమత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తడ: జగనన్న గోరుముద్దలో భాగంగా రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తడ కండ్రిగలో మంగళవారం తడ కండ్రిగ సర్పంచ్ జయప్రద చేతుల మీదుగా ప్రారంభించారు. శశి కుమార్, మండల పరిషత్ అధ్యక్షులు రఘు రెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఇందిరా, పాఠశాల ఛైర్మన్, ప్రధానోపాధ్యాయులు స్వరాజ్య లక్ష్మి, మండల సిబ్బంది గోపీనాథ్, మునీష్, బాలరాజు, మునస్వామి, బాలాజీ, షణ్ముఖి పాల్గొన్నారు.


శ్రీకాళహస్తిలో...


తిరుపతిలో...

సత్యవేడు: విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికే రాష్ట్ర ప్రభుత్వం రాగి జావ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని జడ్పిటిసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో బాలగణేష్, ఎంఈఓ రవి తదితరులు హాజరయ్యారు. మండల వ్యవసాయ సలహా సంఘం ఛైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానీ, వైసీపీ నాయకులు పునీత్ కుమార్, రాబిన్, టెంకాయల క్రిష్ణయ్య, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలం గోవర్ధన పురం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పౌష్టికాహారంలో భాగంగా వారానికి మూడు రోజులు రాగి జావను పంపిణీ చేసే కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి బొప్పన పద్మావతమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఒ సుబ్రమణ్యం రాజు, మండల విద్యాశాఖ అధికారి సరస్వతి, జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి యువజన నాయకుడు వినోద్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు, ఎస్ఎమ్‌సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో జగనన్న గోరుముద్దతో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా మంగళవారం మండలంలోని స్థానిక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తిరుపాలయ్య, గ్రామ పెద్దలు విశ్రాంత ఉపాధ్యాయులు హరిగోపాల్ రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మునెయ్యలు హాజరై విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు.



శ్రీకాళహస్తి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎనలేని కషి చేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవస్థానం ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకష్ణయ్య, పగడాల రాజు, షేక్ సిరాజ్ బాషా, వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, నాని, చింతామణి పాండు, ఆర్కాడ్ శంకర్ పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): రణధీరపురం గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావను అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మంగళవారం పంచాయతీ ఇన్‌ఛార్జి పిఎం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాగిజావను అందించారు. పంచాయతీ ఉపసర్పంచ్ ఉమాపతి, సప్తగిరికాలనీ పంచాయతీ ఉపసర్పంచ్ అశోక్‌కుమార్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు భాస్కర్, సతీష్, రజాక్, మల్లెల నాగరాజు, భాస్కర్ రెడ్డి, రాధా, కుమారి, ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ ఖాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తిరుమలనగర్ పంచాయతీలోని మండల ప్రాథమిక పాఠశాలలో పంచాయతీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మిదేవి, వార్డు సభ్యులు రాము, మోహన్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వంశీ, శ్రావణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంగళం పంచాయతీలో ఉప సర్పంచ్ బైరెడ్డి రమేష్, దయాకర్, రాంబాబు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు రాగిజావను అందించారు.


పుత్తూరులో...

సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లె గ్రామంలో అంగనవాడీ కేంద్రంలో ఐసిడిఎస్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం కింద గర్భవతులకు, తల్లులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు ప్రతిఅంగన్వాడీ కేంద్రంలోనూ పోషణ్ పక్వాడా కార్యక్రమం పౌష్టికాహారం, పెరుగుదల పర్యవేక్షణ, చిరుధాన్యాల ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని సూపర్వైజర్ మాధవి లత తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి భారతి, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరుఅర్బన్: జగనన్న గోరుముద్దలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి ఈ కార్యక్రమంను వర్చువల్ విధానంలో లాంఛనంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు. జిల్లాలో కలెక్టర్ యం.హరినారాయణన్, చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద ప్రారంభించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యార్థులు బాహ్యప్రపంచంతో పోటీపడి నెగ్గేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, పోషక విలువలతో కూడిన మెనూను అమలు చేస్తూ జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. పథకాలతో పాటు పోషక విలువలతో కూడిన రాగి జావను శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌వారి సమన్వయంతో అమలు చేయడం జరుగుతున్నదన్నారు. ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత, పోషకాల లోపాన్ని నివారించేందుకు వారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) బెల్లంతో కూడిన రాగిజావను విద్యార్థులకు జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 వెరైటీలు, ఐదు రోజుల పాటు గుడ్డు, 3రోజులు చిక్కీ, ఇకపై 3 రోజులు రాగిజావ కూడా అందిస్తామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్దలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,457 పాఠశాలల్లోని 1,64,051 మంది విద్యార్థులకు రాగిజావను సరఫరా చేయడం జరుగుతుందని, మధ్యాహ్నభోజన పథకంలో ఇప్పటికే సమూల మార్పులు చేసి జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతిరోజూ మెనూమార్చి బలవర్ధకమైన, మెరుగైన, రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారంగా అందించడం జరుగుతున్నదని అన్నారు. కార్యక్రమానికి చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ గుణశేఖర్‌రెడ్డి, సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

ఆర్.సాధియా, 9వ తరగతి, మునిసిపల్ ఉన్నత పాఠశాల, గిరింపేట, చిత్తూరు విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలోనూ వారి ఆరోగ్య పరిరక్షణను దష్టిలో ఉంచుకుని జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావను అందిస్తున్నారు. విద్యార్థుల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి కతజ్ఞతలు.

విద్యార్థులను రక్తహీనత నుంచి కాపాడే రాగిజావ

- జి.లోచన్, 8వ తరగతి, మున్సిపల్ హైస్కూల్, గిరింపేట

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటుగా, ఉదయం పూట రాగిజావాను అందించే కార్యక్రమం విద్యార్థులకు చాలా ఉపయోగకరం. ఆహారం సరిగా తీసుకొని విద్యార్థులను రక్తహీనత నుండి కాపాడడానికి, ఎండాకాలంలో వడదెబ్బకు గురికాకుండా కాపాడడానికి ఈ రాగిజావ ఉపయోగపడుతుంది.

కార్వేటినగరం: మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో రాగిజావా కార్యక్రమాన్ని హెచ్ఎం గాయత్రీదేవీ ఆధ్వర్యంలో ఎంపీపీ లతబాలాజీ ప్రారంభించారు. మండల కన్వీర్ ధనంజయవర్మ, ఎంపీడీఓ మోహన మురళీ, మండల కోఆప్షన్ మెంబర్ ప్రబాకర్‌రెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ చాంముండేశ్వరి, వైస్‌ఛైర్మన్ మమత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రేఖ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

నగరి: స్థానిక పీసీఎన్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం రాగిజావా పంపిణీని ప్రారంభించారు. ఎంఈవో శ్రీదేవి, కౌన్సిలర్ దయానిధి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే నెత్తం కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ భార్గవి రాగిజావ పంపిణీ ప్రారంభించారు. వైస్ ఎంపీపీ కన్నియప్ప, కౌన్సిలర్ రమేష్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: పౌష్టికాహారంతో మేధోశక్తి పెంపొందిస్తుందని ఎంపీపీ అమరావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు రాధాకష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించారు. జడ్పీ మాజీ ఛైర్మన్ కుమార్ రాజా, సర్పంచ్ ఉమాదేవి, కో ఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, ఎంపిటిసి ఉషారాణి, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, కిషోర్ కుమార్‌రెడ్డి, దొరస్వామి, భరత్, మహేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు: మండలంలోని 58 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 8 ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విద్యాసాగర్, మండల విద్యాశాఖాధికారి పి.లీలారాణి రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందించారు. జెడ్పిటిసి మల్లికారంగనాథ్, బాలాజీ నాయుడు, పెంగరగుంట సర్పంచ్ భువనేశ్వరి, పాఠశాల ఛైర్మన్ మంజునాథ్, హెడ్ మాస్టర్ బాలసుందరం పాల్గొన్నారు. పలమనేరు అర్బన్ మండలంలో జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ పి.లీలారాణి, మునిసిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళి కష్ణ, వార్డ్ కౌన్సిలర్ రవి, స్కూల్ ఛైర్‌పర్సన్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు రాగి జావా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సోమల: ప్రభుత్వ ఆదేశానుసారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టిక ఆహారంలో భాగంగా రాగిజావను మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని 58 పాఠశాలల్లో 3957 మంది విద్యార్థులకు పాఠశాల సిబ్బంది పర్యవేక్షణలో వంటలమ్మలు ప్రభుత్వం సూచించిన కొలతల మేరకు రాగిజావను కాంచి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలో ఎస్ఎంసి ఛైర్మన్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ రెడ్డెప్ప ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్, ఎంపీటీసీ కష్ణప్ప, తమ్మిరెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: చిన్నారులు మొదలుకొని పదో తరగతి విద్యార్థుల వరకు రాగి జావాను ప్రతిరోజు తాగడం వల్ల ఆరోగ్యం పెంపొందుతుందని ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, మండల వైస్‌ఎంపీపీ హరిబాబు అన్నారు. మండలంలోని పిచ్చిరెడ్డి పల్లెలోని పాఠశాల వద్ద ఎంపీపీ అనిత, నెల్లెపల్లె హైస్కూల్లో ఎంపీడీఓ శ్రీదేవి, గంగాధర నెల్లూరు హైస్కూల్లో మండల వైస్‌ఎంపీపీ హరిబాబు లాంఛనంగా మంగళవారం ప్రారంభించారు. మండలంలో 108 స్కూల్స్‌లో 4,926మంది విద్యార్థులు రాగిజావను అందించారు. నెల్లేపల్లె సర్పంచ్ రవిరెడ్డి, పలువురు హెచ్ఎంలు, టీచర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.


తడలో..


రూ.1.72 కోట్లతో ఒరవ కాలువ నిర్మాణం

● చెవిరెడ్డి సహకారంతో శాశ్వత పరిష్కారం ● పనులను పరిశీలించిన ఎంపిపి మోహిత్‌రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దాదాపు 38 ఏళ్లనుండి సప్తగిరికాలనీలో స్థానిక ప్రజలు ఒరవ కాలువ లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వరద నీరు, తెలుగు గంగ నీటి శుద్ధి కేంద్రం నుండి వృధా నీరు ఈ కాలనీల గుండా అడవి నుండి వచ్చే నీరు ఇలా అనేక రూపాల్లో నీటి గండాలను ఎదుర్కొన్న సప్తగిరి కాలనీ, పరిసర కాలనీల ప్రజలు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, ఎంపిపి మోహిత్ రెడ్డికి విన్నవించారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే మండలం, ఎంఎన్ఆర్ ఈజిఎస్, గడపగడపకు నిధులన్నీ కలిపి రూ.1.72 కోట్లతో ఒరవ కాలువ నిర్మాణ పనులను ప్రారం భించారు. ఈ కాలువ నిర్మాణ పనులను మంగళవారం తిరుపతి రూరల్ మండల ఎంపిపి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సప్తగిరి కాలనీ ఉపసర్పంచ్ వసంతు అశోక్‌కుమార్‌రెడ్డి, రణధీరపురం పంచాయతీ ఇన్‌ఛార్జి పిఎం లక్ష్మీనారా యణతో కలిసి పరిశీలించారు. గ్రామ పంచా యతీల అభివృద్ధికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని, అందులో భాగంగా సప్తగిరి కాలనీ పంచాయతీకి ఇప్పటి వరకు రూ.6.70 కోట్లను, ఇతర అభివృద్ధి పనులను కేటాయించడం జరుగుతుందన్నారు. అలానే స్థానికంగా సప్తగిరి కాలనీ, రణధీరపురం పంచాయతీల్లో చెత్త సేకరణకు తుడా నుంచి కేటాయించిన ఎలక్ట్రిక్ ఆటోలను ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఆసరా లబ్ధిదారులతో ఎంపిపి మోహిత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో సప్తగిరికాలనీ సర్పంచ్ కెఎస్ నాగభూషణమ్మ, రణధీరపురం పంచాయతీ ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, ఎంపిటిసిలు ప్రళయకావేరి నారాయణరెడ్డి, లక్ష్మయ్య, తిరుచానూరు మార్కెట్ యార్డు డైరెక్టర్లు మహమ్మద్ ఖాసిం, చిలమంద హరికృష్ణ, వార్డు సభ్యులు భాస్కర్, మల్లెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


టెంకాయ కొట్టి చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి మోహిత్‌రెడ్డి

మంత్రి పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు



ప్రజాశక్తి-నాయుడుపేట: తమ గ్రామంలో శివాలయ పునర్నిర్మాణానికి సహాయాన్ని అందించినందుకు మంగళవారం తిరుపతి లోని మంత్రి నివాసంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి ఆయన్ను కలిసి శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలియ జేశారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో 400 ఏళ్ల క్రితం నిర్మించిన అలకనంద ఆగస్త్యేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి రూ.80 లక్ష లు మంజూరవ్వడానికి కృషి చేసిన పెద్దిరెడ్డికి మేనకూరు గ్రామ ప్రజల తరుపున ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు.


పుత్తూరులో...


గూడూరు రూరల్‌లో...

తిరుపతి కార్పొరేషన్‌లోకి 5 ఊళ్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లోకి ఐదు ఊళ్లను చేరుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. శెట్టిపల్లి, శెట్టిపల్లి దళితవాడ, సిఆర్ఎస్ క్వార్టర్స్, ఉప్పరపాళెం, వినాయకనగర్‌లు కార్పొరేషన్‌లో విలీనం అయ్యాయి. మిట్టగాంధీపురం, మిట్టగాంధీపురం హరిజన వాడ, చెన్నాయగుంట, మంగళం ఇకపై రూరల్ పరిధిలో కొనసాగుతాయి.

పౌష్టిక ఆహారంతో ఆరోగ్యాభివృద్ధి

ప్రజాశక్తి-కోట: అందరూ సకాలంలో పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని స్థానిక ఎంపిడిఓ భవాని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండ లంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం కార్యాలయంలో చిరు ధాన్యాల మహోత్సవంలో భాగంగా పట్టణంలోని పొదుపు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి సంఘాల, మహిళ సంఘాల ద్వారా మండల సమైక్య పండించిన చిరుధాన్యాలతో పౌష్టిక ఆహార పదార్థాలను, పిండి వంట లను కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడివో భవాని పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో పౌష్టిక పదార్థాలు తయారు చేయడం హర్షణీయమని తెలిపారు. ఇన్‌ఛార్జి ఏరియా కోఆర్డినేటర్ వెంకట్రావు, స్థానిక ఏపిఎం రత్నయ్య, సీసీలు, పొదుపు సంఘ మహిళలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: గొల్లపల్లి హైస్కూలు ఆవరణలో రామకష్టాపురం సచివాలయం, పరమేశ్వర మంగళం సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు చిరు ధాన్యాలతో పోషక ఆహార పదార్థాలను తయారు చేసి స్టాళ్ళు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మంగళవారం రాగి లడ్డు, రాగి మురుకులు, రాగి దోసెలు, రాగి చపాతి, సజ్జ వడలు, సజ్జ దోసెలు, నువ్వులు, బెల్లం ఉండలు, అప్పాలు తయారుచేసి ప్రదర్శనలో ఉంచారు. ఎంపిపి మునివేలమ్మ, ఎంపిడీవో ఇందిరమ్మ, వైస్ ఎంపిపి మునస్వామి రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ విరిత, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, టీచర్లు, కిషోర్ బాలికలు ఈ స్టాల్స్‌ను సందర్శించి చిరుధాన్యాలతో చేసిన వంటకాలను రుచి చూసి తయారీ విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిడిపిఒ పద్మజ మాట్లాడుతూ పోషకాహారం చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్థాలతో తినడం వల్ల రక్తహీనతకు గురి కాకుండా పిల్లలు, పెద్దలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరుగురాజుపాలెం సర్పంచ్ మోహన్ మురళి, సూపర్‌వైజర్లు గీతాంజలి, భారతి, కష్టవేణి, అంగన్‌వాడీ టీచర్లు సుభాషిని, రజినీ కుమారి, రాజేశ్వరి, శ్యామల, అమల పాల్గొన్నారు.

గూడూరు రూరల్: అందరూ సకాలంలో పౌష్టికాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని సిడిపిఒ షేక్ మహబూబీ అన్నారు. ఈ సందర్భంగా అయ్యవారిపాలెం ఎడబ్ల్యుసి కార్యాలయంలో మంగళవారం చిరుధాన్యాల మహోత్స వంలో భాగంగా పొదుపు మహిళ సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి సంఘాల, మహిళ సంఘాల ద్వారా మండల సమైక్య పండించిన చిరు ధాన్యాలతో పౌష్టిక ఆహార పదార్థాలను, వాటిలో ఉండే పోషకాలు, తయారు చేసే విధానాన్ని వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుగుణమ్మ, పొదుపు సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.


బాలాయపల్లిలో...

నాగలాపురం: గర్భిణులు, బాలింతలు రక్తహీనత బారిన పడకుండా మంచి పౌష్టికాహారం తీసుకుంటే తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్య అన్నారు. మంగళవారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సత్యవేడు ప్రాజెక్టు పరిధిలోని నాగలాపురం మండలంలోని నందనం సచివాలయంలో చిరుధాన్యాల ఉపయోగాలు, చిరుధాన్యాలు ఉపయోగించి చేసే వంటకాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంధ్య గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నటరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి కుమార్, వీఆర్వో సుకుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంటు ముని లక్ష్మి, డిజిటల్ అసిస్టెంటు వెంకటేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు అమరావతి, మనియమ్మ, దీప, జ్యోతి, నాగలక్ష్మి, సంగీత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

రేణిగుంట: పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని విప్పమానుపట్టేడు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని విప్పమానుపట్టడు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు ఉపాధ్యాయుల సమక్షంలో బడి పిల్లలకు రాగిజావను అందజేసినట్లు పేర్కొన్నారు.

పిచ్చాటూరు: పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యమని స్థానిక ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.మారియమ్మ అన్నారు. మండలంలో మూడియురు, కొత్త గోళ్లకండ్రిగ ఎస్టీ కాలనీలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార ప్రాధాన్యతను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించడంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చొరవ తీసుకొని, ఏ ఆహారంలో ఎలాంటి పోషక విలువలున్నాయో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సి.బేబీ, బి.కల్పలత, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకటసుబ్బమ్మ, అమ్ములు, గోవిందమ్మ, రజని, షఫియా, సచివాలయ సిబ్బంది హేమలత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బాలాయపల్లి: చిరుధాన్యాలతో చేసిన ఆహారం పిల్లలకు శ్రేష్టమని ఏపీఎం విజయకుమారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో మిల్లెట్స్ మాసోత్సవాలు పిఎఫ్ఓ సిసి గంటా రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో చేసిన వంటకాల్లో ఎక్కువ పోషకాలుంటా యన్నారు. చిరు ధాన్యాలు మన పూర్వీకులు తినడంతో బలంగా, దఢంగా, ఆరోగ్యంగా ఉండే వారన్నారు. అంగన్వాడీ సూపర్ వైజర్ రాజేశ్వరి చిరుధాన్యాల గురించి పాటల రూపంలో అలరించారు. అనంతరం చిరుధాన్యాలతో వంటకాలు చేసి ప్రదర్శించారు. అనంతరం ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు గజ్జల రాజగోపాల్, రైతులు, సిసి లు మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


కోటలో...


నాగలాపురంలో...

డీఎస్సీ ఆశావహుల చెవిలో పువ్వులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: డీఎస్సీ నియామకాలు చేపట్టకుండా ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆశావహుల చెవిలో జగన్ ప్రభుత్వం పువ్వులు పెడుతోందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి యం.ఉమేష్ రావు మంగళవారం ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 50,677 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు విరుద్ధంగా కేవలం 717 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని పాఠశాల విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పడం సిగ్గుచేటని ఉమేష్ ఆరోపించారు.

పోషణ పక్వాడ పేదలకు వరం



ప్రజాశక్తి-బాలాయపల్లి: పోషణ పక్వాడ కార్యక్రమం పేదలకు వరమని వెంకటగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయశ్రీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొల్లగుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని వెంకటగిరి సిడిపిఓ షంషాద్ బేగం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ పక్వాడ పథకంతో శిశుమరణాలు తగ్గించవచ్చన్నారు. అనంతరం సిడిపిఓ షంషాద్ బేగం మాట్లాడుతూ బార్డర్‌లో సైనికులు ఏ విధంగా దేశాన్ని కాపాడుతున్నారో అంగన్‌వాడీ సిబ్బంది అలాగేనని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరికీ అందేలా సైనికుల్లాగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్‌పురం తహశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు


ప్రజాశక్తి- ఎస్‌ఆర్‌పురం

రైతుకు ఓపిక నశించింది.. కడుపు మండింది.. చివరికి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారు స్పందించి ఎస్‌ఆర్ పురం ఎమ్మార్వో కార్యాలయంపై మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో లంచం తీసుకుంటూ వీఆర్వో ఎమ్మార్వో పట్టుబడ్డారు.

ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్‌ఆర్‌పురం మండలంలోని శెట్టివానత్తం గ్రామానికి చెందిన లక్ష్మణరెడ్డి తన తండ్రి సుబ్బారెడ్డి మరణించడంతో 1.35ఎకరాల భూమిని తన అన్న రవికుమార్ రెడ్డి పేరుతో మ్యుటేషన్ కట్టడానికి శెట్టివానత్తం సచివాలయానికి నెలరోజల క్రితం వెళ్ళగా సచివాలయ సిబ్బంది తహశీల్దార్ ఇన్ఫెక్షన్స్ ఉంటేనే మ్యుటేషన్ కట్టుకుంటామని చెప్పారు. దీంతో తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లితహశీల్దార్‌ని కలిశారు. తహశీల్దారు షబ్బీర్ బాషా, తయ్యూరు వీఆర్వో గోవింద్ రెడ్డి రైతుని రూ.60వేలు డిమాండ్ చేయగా రూ.25వేలకు ఒప్పందం చేసుకొని, అనంతరం అంత డబ్బులు ఇచ్చుకోలేక ఏసీబీ కాల్ సెంటర్ 14400కు ఫిర్యాదుచేసి ఏసీబీని లక్ష్మణ్ రెడ్డి ఆశ్రయించారు. మంగళవారం ఉదయం ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్, డిఎస్పి జనార్ధన్ నాయుడు, సిఐలు ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్, సునీల్ కుమార్, తహీం హమీద్‌తో పాటు తొమ్మిది మంది సిబ్బందితో పక్కా ప్రణాళికతో ఎస్‌ఆర్ పురం తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. తహశీల్దారు షబ్బీర్ బాషా, వీఆర్వో గోవింద్‌రెడ్డిలను విచారించిన అనంతరం తహశీల్దారు, వీఆర్వోలు లక్ష్మణ్ రెడ్డిని లంచం డిమాండ్ చేసిన మాట వాస్తవమేనని ఒప్పుకున్నారు. ఎవరైనా అధికారులు లంచం అడిగితే 94404 46130 లేదా 14400కి తెలియజేయాలని ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవ ప్రసాద్ తెలియజేశారు. తహశీల్దార్‌ను, వీఆర్‌ఓను నెల్లూరు ఏసీబీ జైలుకు తరలిస్తున్నట్లు ఏసీబీ అడిషనల్ ఎస్పీ తెలిపారు. దాడుల్లో సిఐలు ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్, సునీల్ కుమార్ ఉన్నారు.

తహశీల్దార్‌పై గతంలోనూ కలెక్టర్‌కి ఫిర్యాదు

గత ఐదు నెలల క్రితం సర్పంచులు చిత్తూరు కలెక్టర్‌కి ఎస్‌ఆర్‌పురం తహశీల్దార్‌పై ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో జాయింట్ కలెక్టర్ ఎస్‌ఆర్‌పురం తహశీల్దార్ కార్యాలయంలో విచారణ చేసి పై అధికారులకు రిపోర్ట్ చేశారు. గత ఐదు నెలల క్రితం ఈ తహశీల్దార్‌పై అధికారపార్టీ సర్పంచులు అవినీతి ఆరోపణలు గురించి కలెక్టర్ ఫిర్యాదు చేసి విచారణ చేపట్టిన ఫలితం మాత్రం శూన్యం. అందుకు ప్రతిఫలమే మంగళవరాం జరిగిన సంఘటన ప్రజలు అంటున్నారు.



ఎస్‌ఆర్‌పురం తహశీల్దార్ కార్యాలయంలో విచారిస్తున్న ఏసీబీ అధికారులు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీబీ అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్, పట్టుబడిన వీఆర్‌ఓ

జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

నూతన తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలందరూ ప్రభుత్వసంక్షేమ పథకాల లబ్ధిని పొంది సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఆర్థికంగా ప్రతి కుటుంబం ఎదగాలని ఆశిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర మంత్రులు నారాయణస్వామి, ఉషశ్రీ చరణ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఎంపి రెడ్డిప్ప, మిథన్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణ్, జేసి వెంకటేశ్వర్లు, డిఆర్‌ఓ రాజశేఖర్ జిల్లాలోని శాసన సభ్యులు ఉగాది శు భాకాంక్షలు తెలిపారు.

హార్వాడ్డ్ స్కూల్‌లో ముందస్తు ఉగాది

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

స్థానిక రామ్‌నగర్ కాలనీలోని హార్వాడ్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో మంగళవారం ముందస్తు ఉగాది వేడుకులు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచణ, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రిన్సిపాల్ భాస్కర్ తెలుగు సాంప్రదాయ పండుగల విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. సాంప్రదాయ వస్త్రదారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు, పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి.









నెరవేరని లక్ష్యం

సామూహిక గృహప్రవేశాలు వాయిదా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ఏడాదిన్నరగా ఇదిగో.. అదిగో.. అంటూ సామూహిక గృహప్రవేశాలు వాయిదా పడుతూనే ఉన్నాయి. గతేడి ఉగాది నాటికి ఎలాగైనా జగనన్న సొంతింటి కళ సాకారం చేస్తూ గృహనిర్మాణాలు పూర్తిచేయాలని గృహనిర్మాణశాఖ శ్రమించినా లక్ష్యం చేరుకోలేదంటూ వాయిదా వేశారు. నూరు ఆరైనా.. ఆరు నూరైనా.. ఈ ఉగాదికి సామూహిక గృహప్రవేశాలు ఇండ్ల నిర్మాణాలు సిద్ధం చేసి పూర్తి చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలతో గృహ నిర్మాణశాఖ, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు క్షేత్రస్థాయిలో పర్యటనలు, పరిశీలనలు, అధికారులు సమీక్షలు ఇన్ని చేసినా నిర్ణయించుకున్న లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో గృహప్రవేశాలకు సిద్ధం కాకపోవడం వలన మరోమారు వాయిదా పడ్డాయి.

నిర్ధేశించిన లక్ష్యం మేరకు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయడంతో చిత్తూరు జిల్లా ముందజలో ఉన్నా ఇతర జిల్లాల్లో ఆశించిన మేరకు గృహనిర్మాణాలు పూర్తికాకపోవడంతో ప్రభుత్వం ఉగాది నాటికి సామూహిక గృహప్రవేశాలను వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. చిత్తూరు జిల్లాలో ఈ ఉగాదికి 24.659 గృహాల నిర్మాణాలు పూర్తిచేసి గృహ ప్రవేశాలు సిద్ధం చేయాల్సి ఉంది. ఇందు కోసం రూ.717 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. గృహనిర్మాణశాఖ లెక్కల ప్రకారం ప్రస్తుతానికి 26,831 గృహాలను పూర్తిస్థాయిలో గృహ ప్రవేశాలకు సిద్ధంచేశారు. అయితే ఇతర జిల్లాలు గృహ ప్రవేశాలకు ఇండ్ల నిర్మాణాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయలేకపోయాయి. ఫలితంగా సామూహిక గృహప్రవేశాలు మరోవారు వాయిదా పడ్డట్లుగా గృహనిర్మాణ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. జిల్లాలో 585 లేఅవుట్లులో 71.651 గృహాలు మంజురు చేశారు. అనేక లేఅవుట్లో నేటిని గృహనిర్మాణాలు ప్రారంభించని లబ్దిదార్లు పెద్దసంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వం నుండీ అందిచే రుణం సరిపోకపోవడంతో బేస్మెంట్, గోడలకే పరిమితమైన గృహాలు అనేకం





గృహ నిర్మాణాలు పూర్తి కాని జగనన్న కాలనీ

చిత్తూరు జిల్లాలో 71.651 గృహాలు మంజురు అయితే 66,814 మంది రిజిస్టేషన్ చేసుకున్నారు. ఇంకా 4,837 మంది తాము ఇల్లు నిర్మాంచుకొనేందు రిజిస్టేషన్ చేసుకోలేదు.

మౌలిక వసతుల సమస్య..

అనేక లేఅవుట్లలో మౌలిక వసతులు లేక లబ్ధిదార్లు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం బోర్లు ఏర్పాటు చేసిన పైపులైన్ లేక ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ సమస్యలతో సతమతమౌతున్నారు. కరోనా కారణంగా సిమెంట్, ఇటుకలు, స్టీల్ ధరలు పెరగడం భారంగా మారింది. మరోవైపు ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఇచ్చే లక్షా 80 వేల రూపాయలు ఇంటి నిర్మాణం ఏ పాటికి సరిపోవడం లేదు. గృహ నిర్మాణశాఖ అధికారులు అంచనా మేరకు ఒక్క బేస్మెంట్ (కడగాలు) వేసేందుకు రూ.60 నుంచి 70వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఇచ్చే డబ్బులు మోల్డింగ్ వేసేంత వరకు కూడా సరిపోకపోవడంతో అనేక మంది ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు ముందుకు రావడం లేదు. నిర్మాణ వ్యయం పెంచితే తప్ప జగన లేఅవుట్లో పూర్తిస్థాయి ఇండ్ల నిర్మాణం పూర్తి కావడం సాధ్యం కాదంటున్నారు. పదే..పదే.. సామూహిక గృహప్రవేశాలు వాయిదా వేసుకుంటున్న ప్రభుత్వం లబ్దిదార్లు ఎందుకు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయలేదో గుర్తించి నిర్మాణ వ్యయం పెంచడం, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని జగన్న లేఅవుట్స్ లబ్దిదార్లు కోరుతున్నారు.

ఏప్రిల్ 15న ప్రారంభోత్సవాలు

సామూహిక గృహనిర్మాణాలు వాయిదా పడ్డాయి. చిత్తూరు జిల్లా 26,831 గృహాలు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేసినా రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో గృహప్రవేశాలకు గృహాలు సిద్ధం కాకపోవడంతో సామూహిక గృహప్రవేశాలు వాయిదా పడ్డాయి. ఏప్రిల్ 15వ తేది సామూహిక గృహప్రవేశాలు ఉండే అవకాశముంది. పెద్దసంఖ్యలో లబ్దిదార్లకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరిగింది. కొందరు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వం ఎంతో ఆశయంతో ఇంటి స్థలాలు మంజురు చేసింది. త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టి పూర్తిచేయడం మంచిది.



- పద్మనాభన్, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్

నీటిని పొదుపుగా వాడాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నీటిని వధాగా పోనీకుండా నీటిని పొదుపు చేయవల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా న్యాయ సేవాఅధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ నీటిసరఫరా శాఖ ఎస్ఈ.శంకర్బాబు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, డ్వామా పిడి గంగాభవాని, గ్రౌండ్వాటర్ డిప్యూటీ డైరెక్టర్ గోవర్ధన్రెడ్డిలతో కలిసి ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి అవసరమైన జీవనానికి నీరు ఎంతో ముఖ్యమని, అలాంటి నీరు అనేక రకాలుగా కాలుష్యం అవుతుందని, కాలుష్యరహిత నీరు అందించాలన్న ముఖ్యఉద్దేశంతో మునిసిపల్, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. కొన్ని దేశాలలో నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలా కాకుండా అందరికీ మంచినీరు అందించాలన్నదే ప్రభుత్వ ఉదేశ్యమని అన్నారు. వర్షపు నీరు వధాగా పోకుండా భూమిలోకి ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే రాబోయేతరానికి మనం నీరు అందించిన వారు అవుతామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ అరుణ మాట్లాడుతూ పట్టణంలో సుమారు రెండులక్షల మంది జనాభాకు అవసరమైన నీటిని సరఫరా చేస్తున్నామని, కొన్ని ప్రాంతాలలో ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. అడవిపల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు పట్టణానికి పైపులైన్ ద్వారా నీటిని తీసుకురావడానికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని మూడు చెరువులను కలుషితం లేని చెరువులుగా అభివద్ధి చేయడం జరుగుతుందన్నారు డ్రైనేజ్కు సంబంధించిన వాటర్ చెరువుల్లోకి



సమావేశంలో మాట్లాడుతున్న నగర కమిషనర్ అరుణ

మళ్లించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, గహాలు నిర్మించేవారు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవలన్నారు. దీనివల్ల వర్షపు నీరు వధాగా పోనీయకుండా భూమిలోకి నింపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ. శంకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఇంటింటికీ తాగునీరు అందించాలన్న ముఖ్యఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హార్ గర్ జల్, జలజీవన్ మిషన్ పథకం ద్వారా 2024 నాటికి ప్రతి కుటుంబానికి పరిశుద్ధమైన మంచి నీరు అందించడ కోసం పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో కుటుంబాలకు జలజీవం మిషన్ పథకం ద్వారా ప్రతిఇంటికీ కుళాయి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. డ్వామా పిడి గంగాభవాని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో రైతులకు ఉపయోగపడే విధంగా చెక్ డ్యాములు, ఫారం ఫాండ్స్, అటవీ ప్రాంతంలో కందకాలను తవ్వి, వర్షపునీరు భూమిలోకి ఇంకి భూగర్భజలాలు పెంపొందించే వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో చేపట్టుతున్న నీటిసరఫరా సంబంధించి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతకుముందు నేటి నీటిపొదుపు రేపటికి జీవనాధారంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భూగర్భ జలాల శాఖ ద్వారా జిల్లాలో జలశక్తి అభియాన్ పథకం ద్వారా చేపట్టుతున్న పనులకు సంబంధించి డిడి గోవర్ధన్రెడ్డి వివరించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా జిల్లా చేపట్టే పొల్యూషన్ కార్యక్రమాల గురించి, నీటిపర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్యనివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి ఏఈ శశికళ వివరించారు. జిల్లా ప్రజాపరిషత్, పంచాయతీ, జిల్లా గ్రామీణ అభివద్ధి, నీటి యాజమాన్య సంస్థ, జిల్లా పరిశ్రమలు, వైద్యఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, జలవనరుల శాఖ అధికారులు, ఎన్జిఓలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి: యుటిఎఫ్



ప్రజాశక్తి - రామకుప్పం: మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారులు స్పందించి పరిష్కరించాలని మండల యుటిఎఫ్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు పాల్దేవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగిన యుటిఎఫ్ కార్యవర్గ ఎంపిక సమావేశంలో ప్రసంగించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘుపతిరెడ్డి పాల్గొన్నారు. మండలంలో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉందని ఎవరికైనా అనారోగ్యల కారణంగా రిలీవ్ కూడా దొరికే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్ర సమయంలో అనేక వేదికల మీద ఉపాధ్యాయుల సమస్యలు, పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న సిఆర్పి, సరెండర్ లీవ్, డిఏ బకాయిలు విడుదల, ఉపాధ్యాయుల రెగ్యులర్, సిపిఎస్ రద్దు, పాతపెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సాయి గిరీష్, ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాష్, సహా అధ్యక్షులుగా రామ్మూర్తి నాయక్, కోశాధికారిగా మురుగేష్, కార్యదర్శిగా పురుషోత్తం, రాజా, రామదాసు, రాజవేలు, జిల్లా కౌన్సిలర్లుగా నారాయణ, రవి, షేక్ బాబు, జయ, కేశవులు, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్గా శివరాజన్, సిపిఎస్ కన్వీనర్ ఉత్తర్ కుమార్, మహిళా కన్వీనర్గా సుబ్బమ్మ, షాకిర తదితరులను ఎన్నుకున్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.10లక్షలు

ప్రజాశక్తి -సోమల: మండలంలోని ఆవులపల్లె పంచాయతీలోగల సోమేశ్వర స్వామి ఆలయఅభివద్ధి కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన సొంత నిధులతో పది లక్షల రూపాయల చెక్కును సిజిఎఫ్ కమిటీకి అందజేసినట్టు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపారు. సోమేశ్వరస్వామి ఆలయ అభివద్ధి కోసం ఇదివరకే కోటి రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని అయితే గ్రామస్తుల వాటా కింద పదిలక్షల రూపాయలను కాంట్రిబ్యూషన్ కింద చెల్లించాలని వారు ఆదేశించడంతో మంత్రి స్పందించి తన సొంత నిధులను ఆలయ అభివద్ధి కోసం పది లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు వారు తెలియజేశారు. అతిపురాతన ఆలయంగా శాసనాలలో లిఖించబడ్డ సోమేశ్వరస్వామి ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో మంత్రి ఆదేశాలతో కోటి రూపాయల నిధులతో సర్వాంగ సుందరంగా జీర్ణోదరణ చేసుకోవడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మల్లికార్జున్‌ను అభినందించిన ఎంపి



ప్రజాశక్తి -సోమల: సదుం మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన మల్లికార్జున రెండు గిన్నిస్ రికార్డులు సాధించి మండలానికి ప్రపంచంలోనే పేరు తీసుకువచ్చిన సందర్భంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి మంగళవారం మల్లికార్జునను ప్రత్యేకంగా అభినందించారు. యోగాసనం, అంతర్జాతీయ కాలింగ్ కోడ్లు గుర్తించడంలో ప్రపంచ రికార్డు సాధించి గిన్నిస్‌బుక్‌లో స్థానాన్ని పొందాడు. ఈ సందర్భంగా ఎర్రాతివారిపల్లెలో మిథున్‌రెడ్డిని కలిసిన మల్లికార్జునను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు.

పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి వర్ధంతి వేడుకల్లో మంత్రి



ప్రజాశక్తి- సోమల: పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా సదుం మండలం ఎర్రాతివారిపల్లి గ్రామంలోని భాస్కర్‌రెడ్డి సమాధి వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి తనయుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డిలో ప్రత్యేకపూజలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. మంత్రి సోదరుడైన భాస్కర్ రెడ్డి మతిచింది 29 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన సమాధి వద్ద మంత్రి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు. మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ పెద్దిరెడ్డి, సదుం, సోమల మండలాల పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆశాలకు పని భారం తగ్గించండి..

డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా



డిఎంఅండ్‌హెచ్‌ఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆశాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామీణ, పట్టణ పేదలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశాలకు విలేజ్ క్లినిక్, సచివాలయంలో అదనపు పనులు అప్పజెప్పకూడదని, పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆశాలు తమ న్యాయమైన కోర్కెలతో కూడిన వినతిపత్రాన్ని డిఎం అండ్ హెచ్‌కి అందించారు. ఈ సందర్భంగా ఆశాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగ, అధ్యక్షురాలు కృష్ణవేణి, కోశాధికారి పద్మ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ నియామకాలు ప్రభుత్వం ద్వారానే జరగాలని, ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కష్టపడి పనిచేసే వారిని తొలగించి వారిస్థానంలో అధికార పార్టీకి చెందిన వారిని నియమించడాన్ని ఆపాలన్నారు. రూ.పది లక్షల గ్రూప్‌ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చైతన్య, కాంజీవరం సురేంద్రన్ మాట్లాడుతూ ఆశాలకు కనీసవేతనం రూ.26,000లు నిర్ణయం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేయాలని పనిచేసే ఫోన్లు ఇవ్వాలని కోరారు. ధర్నాలో సుబ్బలక్ష్మి, గీత, నలిని, ప్రియ, వనజ, విజయ, ఆశాలు పాల్గొన్నారు.

సంతలో అవస్థలు



ప్రజాశక్తి- వెదురుకుప్పం: వారపు సంతలో విక్రయదారులకు కొనుగోలుదారులకు అవస్థలు తప్పడం లేదు. వారంలో ప్రతి మంగళవారం వెదురకుప్పంలో వారపుసంత నిర్వహిస్తారు. రైతులు పండించిన పంటను ఈసంతలో నేరుగా కొనుగోలుదారులకు విక్రయిస్తారు. మండలంలోని రైతులే కాకుండా, పక్క మండలాల నుంచి వారు ఇక్కడికి వచ్చి వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. అయితే వర్షం పడటంతో అటు కొనుగోలుదారులు ఇటు విక్రయదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. అకాల వర్షాల వలన వ్యాపారులు నష్టపోయామని చెబుతున్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి-వికోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గృహనిర్మాణాల ప్రగతిపై గహనిర్మాణ శాఖ, వెలుగు, ఉపాధిహామీ శాఖలతో జెడ్‌పి ఛైర్మన్ జి.శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గహ నిర్మాణాల పురోగతి, బిల్లుల చెల్లింపు, తదితర అంశాలపై సమీక్షించారు. మంజూరు అయ్యి వివిధ నిర్మాణ దశలలో ఉన్న గహాలకు ఆలస్యం చేయకుండా పారదర్శకంగా బిల్లులు చెల్లించాలని, ఉపాధిహామీ ద్వారా గహ నిర్మాణాలకు కేటాయించిన బిల్లులు కూడా సకాలంలో నమోదుచేసి చెల్లించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వెలుగు ద్వారా రుణాలు మంజూరు చేసి గహనిర్మాణాలకు సహకరించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్ణయించిన తేదీనాటికి జగనన్న కాలనీలతో పాటు మండలానికి మంజూరైన గహాలను సత్వరం పూర్తిచేసి లబ్ధిదారులు గహప్రవేశాలు నిర్వహించే విధంగా సూచించాలని అధికారుల ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, గహ నిర్మాణశాఖ ఏఈ రామచంద్ర, ఉపాధిహామీ ఎపిఓ అశోక్‌రెడ్డి, వెలుగు సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన షణ్ముఖ యాదవ్



ప్రజాశక్తి -పాలసముద్రం: మండలానికి చెందిన పారిశ్రామికవేత్త షణ్మగ యాదవ్ రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో కలిశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా నీ పరిపాలన సాగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం మీరు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎనలేడుతున్నారు.

పోలీసుస్టేషన్‌కు చేరిన పదో తరగతి ప్రశ్నాపత్రాలు



పలమనేరులో..

ప్రజాశక్తి- పలమనేరు: 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రాలు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. పోలీస్‌స్టేషన్ కటోడియన్స్‌గా ఉన్న కొలమాసనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.విజయ కుమార్, వికోట మండలం ఓగు పాఠశాల ఉపాధ్యాయులు బాలచైతన్య ప్రశ్నపత్రాలు పలమనేరు పోలీసు స్టేషన్‌లో ట్రంక్‌బాక్స్‌లో భద్రపరచి లాక్‌చేసి సీల్ వేశారు. విద్యాశాఖాధికారిణి పి.లీలారాణి, మండలంలోని 7 సెంటర్లకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్, బంగారుపాళ్యం ఎంఈఓ పి.నాగేశ్వరరావు, దొడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు నేతాజీ, మేలుమాయి ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

సోమల: సోమల మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ నెలలో విద్యాశాఖ నిర్వహించే పదవ తరగతి పబ్లిక్‌పరీక్షలు సంబంధించిన ప్రశ్నాపత్రాలను చిత్తూరు నుంచి ప్రత్యేక వాహనంలో సోమల పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలకు చెందిన 341 విద్యార్థులు 10 పబ్లిక్‌పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 10 పరీక్షలను విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాశాఖ వారు తెలిపారు.

బైరెడ్డిపల్లి: ఏప్రిల్ 3వతేదీ జరగనున్న పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు భద్రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల కె.విశ్వనాథ్, ఎస్.గౌహర్ సుల్తాన కలిసి స్థానిక పోలీసు స్టేషన్‌లో భద్రపరిచారు. మండలంలో మూడు సెంటర్లలో 585 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు.


రొంపిచెర్ల: పదవ తరగతి పబ్లిక్‌పరీక్షల ప్రశ్నాపత్రాలు మంగళవారం రొంపిచెర్ల పోలీస్ స్టేషన్‌కు చేరాయి. ఏప్రిల్ 3వ తేదీ నుంచి పరీక్షల ప్రారంభం కానున్నాయని ఈ పరీక్షలకు 279 మంది విద్యార్థులు మండలంలో హాజరు కానున్నారని ఎంఈఓ హసన్ బాష తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి మొదటి సెట్ పరీక్ష ప్రశ్నా పత్రాలు పోలీస్ స్టేషన్ కు చేరాయని, మరో మూడు రోజులలో రెండవ సెట్ ప్రశ్న పత్రాలు రానున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు సుమలత, గిరిప్రసాద్ రెడ్డి పోలీసు అధికారులు పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లిలో..



సోమలలో..



రొంపిచెర్లలో..

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై

ప్రజలకు అవగాహన పెంచాలి

ప్రజాశక్తి- రొంపిచెర్ల: గృహసారథులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచాలని మంత్రి పీఏ మునితుకారాం, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి కోరారు. మండలంలోని 8 గ్రామ సచివాలయాలలో గహ సారథుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసేందుకు కషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో పార్టీకి గహసారథులే కీలకమని అన్నారు. ప్రతి ఓటరుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. అలాగే గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు వున్న వాటిని తెలుసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, ఎంపీటీసీలు లక్ష్మీ కమలాకర్ రెడ్డి, రమణమ్మ, సర్పంచులు నాగిరెడ్డి, ఇబ్రహీం ఖాన్, సుధారాణి, జీవలత, అన్సర్‌బాష, హేమలత, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.


పరీక్షా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కారెపాకం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. సంస్థ అధ్యక్షులు రియాజ్, టిడిపి మండల రైతు అధ్యక్షులు పర్వత రెడ్డి కోటేశ్వర్ రెడ్డి, సంస్థ సభ్యులు అబ్దుల్ రెహమాన్, అబ్దుల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: రూరల్ మండలంలోని గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు రాయడానికి కావలసిన సామాగ్రిని హిందీ ఉపాధ్యాయులు ఎన్.శ్రీరాములు 83 మంది విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భారతి చేతులమీదుగా అందజేశారు.


వరదయ్యపాలెం

సర్వే రాళ్లు నాటే కార్యక్రమం వేగవంతం: కలెక్టర్


సర్వే రాళ్ళు నాటే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అసైన్‌మెంట్ భూముల పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లు నెలాఖరు లోగా పూర్తి చేయాలని, రీసర్వే పనులను వేగవంతం చేసి, సర్వే రాళ్లు నాటే కార్యక్రమం వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. మంగళవారం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, డిఐలు, సర్వేయర్లు, గ్రామసర్వేయర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మశాన వాటికలకు స్థలాలకు, అసైన్‌మెంట్ భూములకు సంబంధించిన పనులను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలన్నారు. ల్యాండ్ కన్వర్షన్‌కు సంబంధించిన పనులను వారం లోపల పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణకు సంబంధించి మంజూరు అయిన నిధులను 10రోజుల లోపల పంపిణీ చేయాలన్నారు. ఇంకా పూర్తి చేయని వాటికి ప్రతిపాదనలను వెంటనే పంపాలని అన్నారు. జిల్లాలో 823 గ్రామాలకు గాను 766 గ్రామాలలో డ్రోన్‌సర్వే పూర్తి అయిందని, మొదటిదశలో 134 గ్రామాలకు సంబంధించి ఆర్‌ఓఆర్ పనులు పూర్తి అయ్యాయని, మొత్తం 284 గ్రామాలకు సంబంధించి ఓఆర్‌ఐలు వచ్చాయని మొదటిదశ పోను మిగతా గ్రామాలలో తర్వాత పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రీసర్వే కార్యక్రమంలో ప్రధానంగా రీసర్వే నిర్వహించిన గ్రామాలకు సంబంధించిన అన్ని పనులు పూర్తిచేసిన గ్రామాలకు సంబంధించి సర్వేరాళ్లు నాటే ప్రక్రియ వేగవంతంగా చేయాలన్నారు. రీసర్వేకి సంబంధించి రానున్న కాలంలో ఎటు వంటి తప్పిదాలు క్షేత్రస్థాయిలో జరగకూడదని అన్నారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో రాళ్లు నాటే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.

అసాంఘిక కార్యక్రమాలను అరికట్టండి సారూ..!




ప్రజాశక్తి- నగరి: నగరిలోని కీళపట్టు వద్ద ఉన్న కుశస్థలి నదిలో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పోలీసులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు జ్యూడిసన్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.విష్ణువర్మకు ఫిర్యాదు చేశారు. ఈ నది మీదుగా సుమారు 20గ్రామాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు వెళుతూ ఉంటారని తెలిపారు. అయితే తమిళనాడు నుంచి విటులు కొంతమంది విద్యార్థులు, స్థానికుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని జడ్జికి వివరించారు. ఇదే విషయాన్ని పలుమార్లు పోలీసులకు, మున్సిపల్ అధికారుల దష్టికి తీసుకెళ్లినా వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కనుక తమ బిడ్డల భవిష్యత్తును కాపాడుకోవడానికి కుశస్థలి నదిలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు ఆడ్డుకోవాలని స్థానికులు జడ్జిని కోరారు. అనంతరం స్థానిక యువకులు నదిలో ముల్లకంపలను జెసిబి ద్వారా తొలగించారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యేలపై దాడి చేయడం సిగ్గు చేటు


గంగాధరనెల్లూరులో...

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై అసెంబ్లీలో దాడి రాష్ట్ర చరిత్రలోనే బ్లాక్ డేగా నిలిచిపోయిందని మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, మండల టిడిపి బీసీసెల్ అధ్యక్షులు జ్యోతియాదవ్ నియోజకవర్గం టిడిపి మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ ధ్వజమత్తారు. జ్యోతియాదవ్ కుమారుడు హర్షవర్ధన్ 10వ పుట్టినరోజు సందర్భంగా అన్నక్యాంటీన్లో పలువురు టిడిపి నేతలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్న క్యాంటీన్లో 146వ రోజు సందర్భంగా 200 మంది పేదలకు అన్నదానం చేశారు. వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే బాల వీరాంజనేయులు, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరిపై అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు భౌతికంగా దాడులు చేయడంపై తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు మునిరాజుల యాదవ్, ఎట్టేరి కోదండరెడ్డి, కుమార్ నాయుడు, శేఖర్‌రాజు, మెహిది, అరుల్ నాదన్, నరసింహులు, జాన్, సగి కుమార్, బుజ్జిబాబు, ప్రకాష్, పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: దళిత ఎమ్మెల్యేపై అసెంబ్లీలో దాడి చేసిన తెలుగుదేశం ఎమ్మెల్యేలపై చర్యలు చేపట్టాలని బంగారుపాళ్యం జడ్పిటిసి సోమశేఖర్ పూతలపట్టు జడ్పిటిసి దేవకి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. తవణంపల్లి ఎంపీపీ సురేష్, మండల విప్ హేమచంద్ర, మాజీ ఎంపీపీ రవి, సర్పంచులు రామతులసీ, ధనంజయ, బాలాజీ, భారతి, ఎంపీటీసీ ఉషారాణి, దళిత నాయకులు పాల్గొన్నారు.


బంగారుపాళ్యంలో..

నగరి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత శాసనసభ్యులు బాల వీరాంజనేయస్వామి, సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై వైసీపీ శాసనసభ్యులు దాడి చేయడం భారతావనికే సిగ్గు చేటని నగరి టీడీపీ పట్టాణాధ్యక్షులు జి.రమేష్ బాబు అన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు జి.రమేష్ బాబు, కె.బాలాజీ, ఎం.ఖాదర్ భాయ్, జ్యోతి నాయుడు, పీకేఎస్.వాసు, బిపి ఆరుముగం పాల్గొన్నారు.

వెదురుకుప్పం: అసెంబ్లీ సాక్షిగా దళిత శాసన సభ్యులైన బాల వీరాంజనేయస్వామిపై సభ్యులు దాడి చేయడం సిగ్గుచేటని రాష్ట్ర సాంస్కతిక విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్.ముని చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటి సిఎం నారాయణస్వామిను విమర్శించారు. వైసిపికి ఓట్లు వేసి గెలిపించినందుకు బడుగు, బలహీన ప్రజలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలను పీల్చిపిప్పి చేసి వారి జీవితాలను దుర్భరంగా మార్చారని, నియోజకవర్గంలో మీ దోపిడీలు దురాగతాలు వల్ల ప్రజలు వేసారి పోయారని అన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రులందరూ డిపాజిట్ కోల్పోతారని జోష్యం చెప్పారు.

హక్కులను అడిగితే నిర్బంధించడం సరికాదు



ప్రజాశక్తి- పలమనేరు: కార్మికులకు కడుపు మండి తమ న్యాయమైన హక్కులను అడిగితే ప్రభుత్వం నిర్భంధించడం సరికాదని జాతీయ మానవ హక్కుల అనుబంధ సంఘం సమరశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పలమనేరు నియోజకవర్గ అధ్యక్షురాలు సరస్వతి ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో చలో విజయవాడ అడ్డగింపుపై ప్రభుత్వము, పోలీసులు చేసిన నిర్భంధాన్ని ఖండిస్తూ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 1ని రద్దు చేయాలని, కార్మిక యూనియన్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్న వివిధ యూనియన్ నాయకులను ముందస్తు నోటీసులు ఇవ్వడం, గహనిర్బంధం చేయడం, అక్రమ అరెస్టులు పేరుతో సుదూర ప్రాంతాలకు తరలించడం చూస్తుంటే మానవ హక్కులు పూర్తిగా నిర్వీర్యం అయినట్లు తేటతెల్లమవుతుందని అన్నారు. కార్యక్రమంలో చిలకమ్మా, హేమలత, నేత్రావతి, వేలాయుధం, మనీ పాల్గొన్నారు.

మామిడికి గిట్టుబాటు ధర కల్పించండి

జేసీకి తెలుగుదేశం వినతి



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మామిడి టన్నుకు రూ.25,000 గిట్టుబాటు ధర ప్రకటించాలని తెలుగుదేశం నాయకులు మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు ఒక లక్ష మంది పైగా రైతులు మామిడి పంటపైన ఆధారపడి బతుకుతున్నారు. కేవలం రైతులే కాకుండా మామిడి పంటపైన ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు పది లక్షల మంది ఆధారపడి బతుకుతున్నారు. వర్షాభావ పరిస్థితులు, నీటిసమస్య కారణంగా ప్రతి సంవత్సరం మామిడి పంట సాగుకు ఖర్చు విస్తతంగా పెరుగుతుందన్నారు. ఇన్ని దాటుకుని మామిడి పంటని సాగుచేసి ఒక దశకు తీసుకొస్తే ఫ్యాక్టరీలు యజమానులు అందరూ కూడా సిండికేట్ అయ్యి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలుగుదేశం నేతలు సప్తగిరి ప్రసాద్, మోహన్‌రాజ్, వెంకటేష్ యాదవ్, సునీల్‌కుమార్ చౌదరిలు జేసి దృష్టికి తీసుకొచ్చారు. రైతుని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, మామిడి రైతుకు టన్నుకు రూ.25వేలు గిట్టుబాటు ధర ప్రకటించాలని కోరారు.

ఉగాదికి సిద్ధమవుతున్న ఆలయాలు

ప్రజాశక్తి- సోమల: ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా బుధవారం మండలంలోని పలు దేవాలయాలలో అర్చకుల ఆధ్వర్యంలో ఉగాది ఆస్థానం నిర్వహించేందుకు ఆలయాలలో ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. పంచాంగ శ్రవణం, రాశిఫలాల ఫలితాలు, మండలంలో రానున్న ఏడాది జరగనున్న మంచి చెడుల విశ్లేషణ, రైతులకు ప్రజలకు జరిగే మంచి చెడులను గురించి ఆస్థానం సందర్భంగా పండితులు ప్రజలకు వివరించడం జరుగుతుంది.



నవవసంత శోభకృత్‌కి... స్వాగతం ..!సుస్వాగతం..!!

తెలుగువారి తొలి పర్వదినం
మదినిండా సంబరంగా జరుపుకునే ఉగాది పర్వదినం
చెఱకు ముక్కల తీయ్యదనం
మామిడి పిందెల పులుపుదనం
వేప పూతల చేదుదనం
సమపాళ్ల మిశ్రమ షడ్రుచుల ఉగాది పచ్చడి
కష్ట సుఖాల సమపాళ్ల జీవిత పరమార్థాన్ని తెలియజేస్తూ..
జరగబోవు శుభాలను, రాబోవు అనర్థాలను..
పంచాంగ శ్రవణాలతో ముందుగా వివరిస్తూ..
సర్వ మానవాళికి మంచి చెడులను తెలియజేస్తూ..
మానవ వికాసాన్ని విశిష్టతను తెలియజేస్తూ..
ఆహ్లాదమై ఉన్న సుమాల పరిమళాలు విరబూస్తూ..
శీతాకాలాన్ని దూరం చేసి,
వెచ్చ వెచ్చని వేసవిని పరిచయం చేసి
జీవరాసులకు సరికొత్త అనుభూతిని అందించి
తెలుగువారి లోగిళ్ళలో అనుభూతులను నింపుతూ..
జగతి మెచ్చే జనులు నచ్చే ఆహ్లాద విరులైన వసంత ప్రకృతి
ఆగమనాన్ని
సృష్టిలో జీవజాలానికి పరిచయం చేస్తూ..
చిగురించిన తరువుల చిగుళ్ళపైన
కూహూ..కూహూ.. కోకిల రాగాల సరాగాలతో
స్వాగతం పలుకుతున్న శోభకృత్ నామ సంవత్సరం కలిగించాలి శుభాలు..
శోభాయమానంగా వెలగాలి తెలుగు
వారి లోగిళ్లు..
తెలుగు వారి జీవితంలో నవ
వసంతంలా నిండుగా ఆహ్వానం
పలుకుతున్న శోభకత్ నామ
సంవత్సరానికి స్వాగతం..!
సుస్వాగతం..!!



రచయిత:జరుగుమల్లి వీరయ్య
కలికిరి,కొటాల అన్నమయ్య జిల్లా
8106974626

శోభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ప్రజలందరికీ శుభకృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు కె.నారాయణస్వామి, విద్యుత్ శాఖా మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. అలాగే చిత్తూరు, తిరుపతి ఎంపిలు రెడ్డెప్ప, మద్దిల గురుమూర్తి, జిల్లా పరిషత్ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి, జేసీ డికె బాలాజీ, డిఆర్‌ఒ శ్రీనివాసరావు తెలిపారు. ఉగాది పండుగను సాంప్రదాయబద్ధంగా ప్రజలు జరుపుకోవాలన్నారు. జిల్లా పాడిపంటలతో, సిరిసంపదలతో తులతూగాలని, జిల్లాకు పరిశ్రమలు మరిన్ని రావాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉండాలన్నారు. తుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలందరికీ తుడా ఛైర్మన్ చెవిరెడ్డి



భాస్కర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్, తుడా అధికారులతో చెవిరెడ్డి సమీక్షించారు. ఈ సమీక్షలో అమరావతి నుంచి తుడ ఛైర్మన్, తుడా కార్యాలయం నుంచి వీసీ హరికృష్ణ, సెక్రటరీ లక్ష్మి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఒఎస్‌డి వెంకట సుబ్బయ్య, టౌన్‌ప్లానింగ్ అధికారి విద్యాలత పాల్గొన్నారు. నగర మేయర్ డాక్టర్ శిరీష శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు మహతిలో ఉగాది ఉత్సవం

టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టులు, సంక్షేమ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ శోభకత్ నామ సంవత్సర ఉగాది ఉత్సవం మార్చి 22వ తేదీ బుధవారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో ఘనంగా జరగనుంది. ఉదయం 9.30 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ముందుగా ఎస్.వి.సంగీత, నత్య కళాశాల ఆధ్వర్యంలో మంగళధ్వని, టీటీడీ ఎస్.వి ఉన్నత వేదాధ్యయన సంస్థవారిచే వేదపారాయణం నిర్వహిస్తారు. టీటీడీ ఆగమసలహాదారు, జాతీయ సంస్కత విశ్వవిద్యాలయం ఆచార్యులు వేదాంతం విష్ణుభట్టాచార్యులు పంచాంగ శ్రవణం చేస్తారు. తిరుపతికి చెందిన ప్రముఖ అవధానిఆముదాల మురళి అష్టావదానం చేస్తారు. అనంతరం టీటీడీ ఉద్యోగుల పిల్లలకు వేషధారణ పోటీలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. అనంతరం ఉగాది పచ్చడి ప్రసాద వితరణ ఉంటుంది.





